APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | మంగళవారం | 25 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 83 | పేజీలు : 12 | వెల : 5/-



## నేడు అయోధ్యలో ప్రధాని మోడీ పర్యటన

2 లో..



## బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం

- కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తాం
- 42శాతం ఇవ్వకుండా దేశమంతా రాహుల్ ప్రచారం
- రాహుల్ బిసి వ్యతిరేకతను ఢిల్లీలోనే ఎండగడతాం
- వచ్చే పార్లమెంటులో దీనిపై రాహుల్ చర్చించాలి
- బిఆర్ఎస్ నేతల సమావేశంలో కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త :** బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహంపై ఆ పార్టీ తీరును ఎండగడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి, అడుగడుగునా బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తామని అన్నారు. తెలంగాణ బీసీలకు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడతామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో బీసీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్‌తో కలిసి

మిగతా 2వ పేజీలో..



## జస్టిస్ సూర్యకాంత్ ఇండియన్ మిలార్డ్

- భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం
- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- హాజరైన పలు దేశాల న్యాయమూర్తులు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు

మిగతా 2వ పేజీలో..

# సంగ్రామానికి సై

- త్వరలోనే పంచాయితీ ఎన్నికలు
- రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్
- కొడంగల్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి

**కొడంగల్- నీలగిరివార్త:** రాష్ట్రంలో త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునేవాళ్లను ఈ ఎన్నికల్లో ఎన్నుకోవద్దని సూచించారు. అభివృద్ధి చేసే వారికే అండగా నిలవండి అని కోరారు.సర్పంచ్ ఎన్నికలు అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని మహిళలు ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ ఎన్నికల కోసం

మిగతా 2వ పేజీలో..



# అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

- చదువుతోనే ఉజ్వల భవిష్యత్
- కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్
- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
- అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
- గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
- అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం
- సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



**కొడంగల్- నీలగిరివార్త :** మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభ మవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని

మిగతా 2వ పేజీలో..



## జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి
- గ్రేటర్ కార్పోరేటర్లకు కెటిఆర్ దిశానిర్దేశం

2 లో..

## హిందీ హీరో ధర్మేంద్ర కన్నుమూత

- బాలీవుడ్ దిగ్గజ నటుడు మరణం
- అనారోగ్యంతో చికిత్సపొందుతూ మృతి
- పలువురు సినీ ప్రముఖులు సంతాపం



**ముంబై :** భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న

మిగతా 2వ పేజీలో..

## కోకాపేట భూముల ధరలకు రెక్కలు

### ఎకరం ధర రూ.137.25 కోట్లు

**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్ కోకాపేటలో ప్లాట్లు రికార్డు ధర పలికాయి. నియోపోలిస్ దగ్గర రికార్డు స్థాయిలో ప్లాట్లు అమ్ముడుపోయి నట్లు తెలుస్తోంది. ఎకరం



మిగతా 2వ పేజీలో..

## నిరంజన్ రెడ్డి అవినీతితోనే ఓడారు

- ఫామ్‌హౌజ్‌లు కట్టుకుని పార్టీకి చెడ్డపేరు
- మాజీమంత్రిపై జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్



**హైదరాబాద్- నీలగిరివార్త :** బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. మాజీ మంత్రి చేసిన అవినీతికి వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు కోలుకోలేని దెబ్బ పడిందని వ్యాఖ్యలు చేశారు. ఆయన మూడు నాలుగు ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని.. చెప్పలేనంత అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఎమ్మార్వో

మిగతా 2వ పేజీలో..

## వేధింపుల భర్తను కడతేర్చిన భార్యలు

- పెట్రోల్ పోసి నిప్పంటించిన ఇద్దరు పెళ్లాలు

2 లో..

## వివాహేతర సంబంధంలో చిన్నారి హత్య

- తల్లికి, సహకరించిన వ్యక్తికి యావజ్జీవ శిక్ష
- వరంగల్ కోర్టు సంచలన తీర్పు

2 లో..

# మహిళా సంఘాలకు 304 కోట్లు

- విడుదలకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- అధికారులో డిప్యూటి సిఎం వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్ - నీలగిరివార్త :** రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. తాజాగా మహిళా స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. ఈ



మహిళా సంఘాలకు రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం విడుదల చేసింది. 3,57,098 గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో ఈ నిధులను జమ చేసింది. సోమవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,

మిగతా 2వ పేజీలో..



## కేంద్రం దెబ్బతో దిగివచ్చిన మావోలు

- ఆయుధాలు వీడుతామని ప్రకటన
- కూంబింగ్ చర్యలు ఆపాలని షరతులు

**విజయవాడ- నీలగిరివార్త :** వరుస ఎనకౌంటర్లు, లొంగుబాట్లు, ఆపరేషన్ కగార్‌ల నేపథ్యంలో మావోయిస్టులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నిజానికి 90శాతం దెబ్బ తినట్లుగానే భావించాలి. ఈ క్రమంలో ఆయుధాలను వీడటంపై మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆ మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్

మిగతా 2వ పేజీలో..

## ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

- వసతుల కల్పనకు కేంద్రం చర్యలు
- సక్రమంగా వినియోగించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- జమ్మికుంటలో ఆధునిక వైద్య పరికరాలు ప్రారంభించిన బండి



**కరీంనగర్- నీలగిరివార్త :** పేద ప్రజలు అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను విశ్వసించి వస్తారని, ఆ నమ్మకాన్ని పెంపొందించే దిశలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బండి సంజయ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ అవకాశాలను సక్రమంగా వినియోగించుకోలేక పోతుందని విమర్శించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి యాభై లక్షల సిఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ

మిగతా 2వ పేజీలో..

# కుటుంబం యూనిట్‌గా స్మార్ట్ కార్డు

- అన్ని వివరాలతో అమలుకు సన్నద్ధం
- జూన్‌లోగా స్మార్ట్ కార్డు జారీ
- ఫ్యామిలీ బెనిఫిట్ సిస్టమ్ అమలు
- ఏపీ సిఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి- నీలగిరివార్త :** రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించా లన్నదే ప్రభుత్వ లక్ష్యం. కొన్ని పథకాలకు

మిగతా 2వ పేజీలో..

## ముగిసిన ఐ బొమ్మ రవి కస్టడీ

కీలక సమాచారం రాబట్టిన పోలీసులు



2 లో..

## సనత్‌నగర్ ఇఎస్ఐ ఆస్పత్రిలో ప్రమాదం

సెంట్రింగ్ కూలి ముగ్గురు కార్మికుల దుర్మరణం



2 లో..

## మరో 15మంది మావోల లొంగుబాటు



2 లో..

## ముగిసిన ఐ బొమ్మ రవి కస్టడీ

**కీలక సమాచారం రాబట్టిన పోలీసులు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఐబొమ్మ రవి పోలీస్ కస్టడీ ముగిసింది. 5 రోజుల కస్టడీలో సైబర్ క్రైమ్ పోలీసులు కీలక సమాచారం రాబట్టారు. రవి వెబ్ సైట్, డొమైన్ నెట్ వర్క్, ఐపీ మాస్కలతో పాటు అన్నింటిపై పోలీసులు ఆరా తీశారు. 20 కోట్ల రూపాయల లావాదేవీలపై బ్యాంకు అధికారుల సహకారంతో బదిలీ వివరాలు తెప్పించుకుని మరీ పోలీసులు రవిని ప్రశ్నించారు. రవి స్నేహితులు, చెల్లెలు చంద్రిక వ్యవహారంపై వివరాలు సేకరించారు. రవి, అతడి స్నేహితుడు కలిసి టెక్నికల్ ఆపరేషన్స్, డేటా హైడింగ్, సర్వర్ యాక్సెస్, వీపీఎన్, ఐపీ మాస్కింగ్ వంటి అంశాల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. రవికి, రవి స్నేహితుడు నిఖిల్‌కి మధ్య భారీగా డబ్బుల బదిలీలు జరిగినట్లు తేలింది. క్రిప్టో ద్వారా అమౌంట్ బదిలీ చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. పోలీసుల ప్రశ్నలకు 'నేను ఒక్కడినే అన్ని చేశాను. నా వెనుక ఎవరూ లేరు'అని రవి చెప్పినట్లు సమాచారం. రవి కస్టడీకి సంబంధించి మంగళవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ సమావేశం నిర్వహించనున్నారు. ఐబొమ్మ రవిపై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో 5 కేసులు నమోదు అయ్యాయి. మిగతా కేసుల్లో సైబర్ క్రైమ్ పోలీసులు పిట్ వారెంట్ దాఖలు చేశారు.

## వివాహేతర సంబంధంలో చిన్నారి హత్య

**తల్లికి, సహకరించిన వ్యక్తికి యావజ్జీవ శిక్ష, వరంగల్ కోర్టు సంచలన తీర్పు**

**వరంగల్- నీలగిరివార్త :** వివాహేతర సంబంధించన కేసులో వరంగల్ కోర్టు సంచలన శిక్ష విధించింది. ఈ కేసులో ఇద్దరికి జీవిత ఖైదు విధించారు. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందని మూడేళ్ల కూతురిని అతి కర్కశంగా హతమార్చిన తల్లికి, ఆమెకు సహకరించిన మరో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయస్థాన న్యాయమూర్తి వి.బి.నిర్మలాగీతాంబ సోమవారం తీర్పు వెల్లడించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. హైదరాబాద్ చార్మినార్ ప్రాంతంలో ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న సయ్యద్ యూసఫ్‌కి భార్య, ఇద్దరు పిల్లలు. వారిని పట్టించుకోకపోవడంతో పిల్లలను తీసుకొని భార్య యూసఫ్‌ను వదిలి పెట్టి వెళ్లింది. అదే ప్రాంతంలో సయ్యద్ హజీరా బేగం తన భర్త ఇంతియాజ్ అలీ, మూడేళ్ల కూతురు ఫాతిమా సబాతో నివసిస్తున్నారు. యూసఫ్‌కు, హజీరా బేగం మధ్య పరిచయం పెరిగి వివాహేతర సంబంధం ఏర్పడింది. హైదరాబాద్‌లో ఉండటం క్షేమం కాదని భావించి వీరిద్దరూ చిన్నారి ఫాతిమా సబాతో కలిసి వరంగల్‌లోని రంగశాయిపేటకు వచ్చారు. పాతసామాను వ్యాపారి మహ్మద్ ఖాసిం వద్ద పనికి కుదిరారు. అదే వ్యాపార ప్రాంగణంలో ఒక గదిలో జీవిస్తున్నారు. కొన్నాళ్ల తరువాత వివాహం చేసుకోవాలని హజీరా బేగం యూసుఫ్‌ను కోరింది. చిన్నారిని అడ్డు తొలగిస్తేనే వివాహం చేసుకుంటా ననడంతో ఆమె అంగీకరించింది. దీంతో యూసఫ్ 2022 ఏప్రిల్ 23న నిద్రిస్తున్న చిన్నారి రెండు చేతులను గట్టిగా పట్టుకొని గిరాగిరా తిప్పి నేలకు కొట్టాడు. ఆ వెంటనే కన్నతల్లి ఆ చిన్నారి నోరుమూసి గొంతు నులిమేసి హత్య చేసింది. ఈ విషయంపై పాత సామాన్ల వ్యాపారి ఖాసిం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిల్స్‌కాలనీ పోలీసులు హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. కేసు విచారణలో నేరం రుజువు కావటంతో న్యాయస్థానం నిందితులిద్దరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.

## వేధింపుల భర్తను కడతేర్చిన భార్యలు

**పెట్రోల్ పోసి నిప్పంటించిన ఇద్దరు పెళ్లాలు**

**నిజామాబాద్- నీలగిరివార్త :** మద్యం సేవించి తరచూ వేధిస్తున్న భర్తను ఇద్దరు భార్యలు కలసి మట్టుబెట్టారు. దారుణంగా హత్య చేశారు. ఆయన ఇద్దరు భార్యలు పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలం దేవక్కపేటలో చోటు చేసుకుంది. దేవక్కపేటకు చెందిన మలవత్ మోహన్ (42)కు ఇద్దరు భార్యలు కవిత, సంగీత ఉన్నారు. మోహన్ తరచూ మద్యం తాగుతూ.. భార్యలతో గొడవ పడుతుండేవాడు. ఆదివారం రాత్రి వారిద్దర్నీ గదిలో బంధించాడు. దీంతో విసిగిపోయిన భార్యలిద్దరూ అతడిని వదిలించుకోవాలనుకున్నారు. పథకం ప్రకారం.. సోమవారం ఉదయం పెట్రోల్ కొనుగోలు చేసి తీసుకొచ్చారు. ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న మోహన్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో మంటలు అంటుకొని మోహన్ అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం వారిద్దరూ అక్కడి నుంచి పారిపోయారు. మృతుడి సోదరుడు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. భార్యల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

## సనత్‌నగర్ ఇఎస్ఐ ఆస్పత్రిలో ప్రమాదం

**సెంట్రింగ్ కూలి ముగ్గురు కార్మికుల దుర్మరణం**

**హైదరాబాద్- నీలగిరివార్త :** సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో సోమవారం ప్రమాదం జరిగింది. భవనం మరమ్మతులు చేస్తుండగా.. సెంట్రింగ్ కుప్పకూలింది. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో ముగ్గురు కార్మికులు మరణించారు. ఈఎస్ఐలోని అత్యవసర విభాగంలో ఆధునీకరణ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో.. వాటిని తొలగించి కార్మికుల మృతదేహాలను బయటకు తీశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈఎస్ఐ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

## నేడు అయోధ్యలో మోడీ పర్యటన

**రామాలయంపై పతాకాన్ని ఆవిష్కరించనున్న మోడీ**

**అయోధ్య :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం అయోధ్యలో పర్యటించనున్నారు. ఇక్కడి రామ జన్మభూమి మందిర్‌ను దర్శించనున్నారు. రామాలయ నిర్మాణం పూర్తయినందుకు సంకేతంగా శ్రీరామ జన్మ భూమి మందిర శిఖరంపై పతాకాన్ని ఆయన ఆవిష్కరిస్తారు. ఈ ఘట్టం దేశ సామాజిక–సాంస్కృతిక–ఆధ్యాత్మిక ప్రయాణంలో మరో మైలురాయిగా పేర్కొంటున్నారు. ఇదేరోజు మార్గశిర మాసంలోని శుక్ల పక్షంలో వచ్చే పంచమి కావడం, ఇదే అభిజిత్ ముహూర్తంలో సీతారాముల వివాహ పంచమి కూడా కావడం విశేషం. సిక్కుల తొమ్మిదవ గురువు గురుతేజ్ బహదూర్ ఆత్మబలిదాన దినోత్సం కూడా ఇదే రోజు వస్తోంది. 17వ శతాబ్దంలో అయోధ్యలో గురుతేజ్ బహదూర్ 48 గంటల సేపు ధ్యానం చేశారు. ప్రధానమంత్రి మంగళవారం ఉదయం 10 గంటలకు వశిష్ట, విశ్వామిత్ర, అగస్త్య, వాల్మీకి, దేవి అహల్య, నిషదరాజు గుహుడు, శబరి మాత మందిరాలతో కూడిన సప్తమందిర్‌ను దర్శిస్తారు. 11 గంటలకు శేషావతార్ మందిర్, మాతా అన్నపూర్ణ మందిరాలను దర్శించుకుంటారు. రామ దర్బార్ గర్భగృహం, రామలీలా గర్భగృహంలో పూజల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో శ్రీ రామజన్మ భూమి మందిర్ శిఖరంపై కాషాయం రంగు పతాకాన్ని ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా రామరాజ్యం ఆదర్శాలు, జాతీయ సమైక్యత, భారతదేశ సమున్నత వారసత్వంపై ప్రధాని ప్రసంగి స్తారు. రామమందిరానికి సహాయం చేసిన దాతలను ఈ వేడుకలకు అధికారికంగా ఆహ్వానించనున్నట్టు ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించింది. దేశం నలుమూలల నుంచి 8000 మంది ఆహ్వానితులు పాల్గొంటారని అంచనా.

# జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్దంగా ఉండాలి

- కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి
- గ్రేటర్ కార్పొరేటర్లకు కెటిఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్- నీలగిరివార్త :**



జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. మంగళవారం జరుగనున్న గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు వివిధ అంశాలపై కేటీఆర్ మార్గదర్శనం చేశారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరపున వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండోసారి జీహెచ్ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తీరును అభినందించారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

## బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం

మొదటిపేజీ తరువాయి..

హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎలాంటి రిజర్వేషన్ల పెంపు జరగక ముందే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు తెలంగాణలో ఇచ్చినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకుంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ చేస్తున్న మోసాన్ని దేశ ప్రజల ముందు ఉంచుతామన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే లోక్‌సభలో అపోజిషన్ లీడర్‌గా ఉన్న ఆయన వెంటనే ఈ అంశం పైన పార్లమెంటులో చర్చకు వచ్చేలా చూడాలన్నారు. ఒకవేళ కేంద్రంలోని బీజేపీ సహకరించకుంటే రాహుల్ గాంధీ ఎందుకు ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తరని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి నిజంగానే బీసీలపై, 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్ మెంబర్ బిల్లు సైతం ప్రవేశపెట్ట వచ్చు కదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ అంశంపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ నుంచి ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభలో గళం లేవనెత్తాలన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల చుట్టే మొత్తం అంశాన్ని తిప్పుతూ, కాంగ్రెస్ బీసీలకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే విద్య, ఉపాధి, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అంశాన్ని పక్కన పెట్టిందని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు బీసీలకు బడ్జెట్‌లో సంవత్సరానికి 20,000 కోట్లు కేటాయిస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. వచ్చే బడ్జెట్‌లో 20వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించేలా కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు.

## అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు.

## మహిళా సంఘాలకు 304 కోట్లు

మొదటిపేజీ తరువాయి..

మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జిల్లా డీఆర్‌డీఏ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఈ నిధులను మహిళలకు అందచేయనున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమం జరుగుతుందని డిప్యూటి సిఎం భట్టి వెల్లడించారు. ములుగు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క.. ఏటూరు నాగారం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని తెలిపారు. ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ భారం లేకుండా ప్రభుత్వమే వాటిని చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందంటూ బీఆర్ఎస్ పార్టీపై ఈ సందర్భంగా సీతక్క మండిపడ్డారు. అంతే కాకుండా స్వయం సహాయక సంఘాల్లోని మహిళల పొదుపు సొమ్మును సైతం గత ప్రభుత్వం కాజేసిందని విమర్శించారు. అభయహస్తం నిధులను కూడా ప్రభుత్వం మింగేసిందన్నారు. కానీ తమ ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఎన్నో పథకాలను ప్రారంభించిందని గుర్తు చేశారు. మహిళలకు నిధులను సమీకరించడమే కాదు.. ఈ వడ్డీలను కూడా సకాలంలో చెల్లిస్తున్నామని చెప్పారు. ఆడబిడ్డల కష్టాన్ని కాజేసి కన్నీళ్ళకు కారణమైన బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదంటూ ఆ పార్టీ నేతలకు సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లు తగ్గకుండా బ్యాంక్ లింకేజీ రుణాలను ప్రభుత్వం అందిస్తుందని సీతక్క వివరించారు. ఈ సంఘాలకు క్రమం తప్పకుండా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుంది. తాజాగా రూ. 304 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. మహిళా సంఘాల ఖాతాల్లో ఈ నిధులు జమ అయినాయి.

## కేంద్రం దెబ్బతో దిగివచ్చిన మావోలు

మొదటిపేజీ తరువాయి..

ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది. దేశం, ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను అంచనా వేస్తూ ఆయుధాలు త్యజించడం ద్వారా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను దాదా ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని మేంసమర్థిస్తున్నాం. కేంద్ర కమిటీ సభ్యులు సతీశ్ దాదా, చంద్రన్న ఇటీవల ఈ నిర్ణయాన్ని సమర్థించారు. ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ సైతం తుపాకులను వదిలేయాలని భావిస్తోంది. అయితే మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు ఫిబ్రవరి 15 వరకు సమయం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాం అని లేఖలో పేర్కొన్నారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

మొదటిపేజీ తరువాయి..

ఆసుపత్రుల్లో వైద్య సేవల బలోపేతంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గిపోతున్నదని, ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు సిఎస్సార్ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయలు అందజేసి ఆధునిక పరికరాలను తీసుకురావడంలో విజయవంతమయ్యామని చెప్పారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం రూమ్, ఎక్స్?రే మిషన్‌తో పాటు అవసరమైన ఇతర పరికరాలను ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. పరికరాల లేమి పేరుతో పేద రోగులను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయొద్దని వైద్యులకు సూచించారు. సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై మంచి విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలోని చెక్‌డ్యాంల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు.

## కుటుంబం యూనిట్‌గా స్మార్ట్ కార్డు

మొదటిపేజీ తరువాయి..

లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని, వచ్చే ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలి. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలి. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలి.. అని అన్నారు.

## మరో 15మంది మావోల లొంగుబాటు

**రాయ్‌పూర్ :** మావోయిస్టల లొంగుబాటు కొనసాగుతోంది. తాజాగా ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 15 మంది కీలక మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ఐదుగురు మహిళలు, 10 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీఎల్‌జీఏ నంబర్ వన్ బెటాలియన్‌లో చురుగ్గా పని చేస్తున్న నలుగురు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.40 లక్షల రివార్డు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

## సంగ్రామానికి సై

మొదటిపేజీ తరువాయి..

రాజకీయాలను పక్కనబెట్టాలని సూచించారు. అభివృద్ధి విషయంలో అంతా ఒక్కటే అని సంకేతమివ్వాలని సూచించారు. కొడంగల్‌లో పర్యటన సందర్భంగా అక్షయ పాత్ర కిచెన్‌కు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. అలాగే రూ.103కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ప్లలె వెలుగు బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రూ.5వేల కోట్లతో కొడంగల్‌లో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తామని.. రాష్ట్రం నలుమూలల నుంచి చదువు కోసం కొడంగల్‌కు వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఢిల్లీకి నోయిడా తరహాలో కొడంగల్ మారబోతోందని పేర్కొన్నారు.

## జస్టిస్ సూర్యకాంత్ ఇండియన్ మిలార్డ్

మొదటిపేజీ తరువాయి..

చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టాపొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హై కోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడాఉన్నాయి.

## హిందీ హీరో ధర్మేంద్ర కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పది రోజులక్రితం ముంబై లోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది.

## నిరంజన్ రెడ్డి అవినీతితోనే ఓడారు

మొదటిపేజీ తరువాయి..

ఆఫీస్‌ను కాల్చేస్తే కూడా ప్రజలు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని.. ఎదురు తిరిగిన 32 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి జైలుకు పంపారంటూ మాజీ మంత్రిపై ఫైర్ అయ్యారు. ఇలాంటి అవినీతిపరుడిని చిత్తుగా ఓడించడం సరైన నిర్ణయమన్నారు. వనపర్తి నియోజకవర్గంలో నిరంజన్ రెడ్డి రాచరిక పాలనను తలపించారని విమర్శించారు. ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వని నిరంజన్ రెడ్డి తనకు తాను నీళ్ల నిరంజనుడుగా పేరు మార్చుకున్నారంటూ ఎద్దేవా చేశారు. 'నా గురించి ఇంకొక్కసారి ఎక్కడైనా మాట్లాడితే నీ తాట తీస్తా ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకో' అంటూ నిరంజన్ రెడ్డికి కవిత వార్నింగ్ ఇచ్చారు.

## కోకాపేట భూముల ధరలకు రెక్కలు

మొదటిపేజీ తరువాయి..

ధర రూ.137.25 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గత రికార్డులను ఇది తిరగరాసింది. అధికారులు ప్లాట్ నెంబర్ 17, 18కి ఈ వేలం నిర్వహించారు. అధికారిక సమాచారం ప్రకారం.. ప్లాట్ నెం. 17లో 4.59 ఎకరాలు ఉండగా ఈ వేలంలో ఎకరానికి రూ. 136.50 కోట్లు పలికింది. ప్లాట్ నెం 18లో 5.31 ఎకరాలు ఉండగా ఎకరానికి రూ.137.25 కోట్లు పలికింది. వేలంలో 9.90 ఎకరాలకుగాను ఊఓఆంకి రూ.1,355.33 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. కోకాపేటలో మిగిలిన భూములను నవంబర్ 28వ తేదీన అధికారులు వేలం వేయనున్నారు. కాగా, నియోపోలీస్ లేఅవుట్‌లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థలు పెద్ద ఎత్తున పోటీపడుతున్నాయి. అంతేకాకుండా, ఇక్కడ ఎన్ని అంతస్తులు నిర్మించాలన్నదానిపై పరిమితి కూడా లేదని తెలుస్తోంది. ఫ్లోర్స్ విషయంలో లిమిట్ లేకపోవడంతో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు నిర్మించుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ అటు ఓఆర్ఆర్‌కు ఇటు రాయదుర్గం ఐటి కంపెనీలకు దగ్గరగా ఉండటంతో కోకాపేట భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

మంగళవారం

25.11.2025


## హెచ్ కే ఎం అల్పాహార కిచెన్ షెడ్ ను పరిశీలించిన సీఎం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

కొడంగల్ నియోజకవర్గంలోనీ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో గల హెచ్ కే ఎం చారిటబుల్ ఫౌండేషన్ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ షెడ్ ను సోమవారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి హెలికాప్టర్ లో వచ్చిన ముఖ్యమంత్రి తాండూర్ మార్గంలోని హైలిపాడ్ వద్ద నుంచి నేరుగా కిచెన్ షెడ్ కు చేరుకున్నారు. కిచెన్ షెడ్ లో అత్యాధునిక సాంకేతిక తో వంటలు చేసే యంత్రాలను, వాటి ద్వారా ఒకేసారి వందల మందికి అవసరమయ్యే అల్పాహారం తయారీ విధానాన్ని ఆ ఫౌండేషన్ నిర్వాహకులు ముఖ్యమంత్రి కి వివరించారు. ఈ సందర్భంగా సీఎం దోశలు చేసే యంత్రాన్ని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ మత్స్య క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






## మానసిక దృఢత్వంతో పాటు శారీరక దృఢత్వం ఎంతో అవసరం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కండ్ల కొయ్యలో నూతనంగా ఏర్పాటుచేసిన "ఆర్నాల్డ్ జిమ్ 2" ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు, మాజీ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నేటి ఉరుకుల, పరుగుల దైనందిక జీవితంలో మానసిక దృఢత్వంతో పాటు శారీరక దృఢత్వం ఎంతో అవసరం అని, ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం చేసినట్లయితే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అశోక్ ముదిరాజ్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు రాజేందర్, ఎక్స్ కౌన్సిలర్ కృష్ణ గౌడ్, రాజు, సుధాకర్, రాజశేఖర్ గౌడ్, గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు కోరుతూ

### నవంబర్ 25 న ప్రధానమంత్రికి, పార్లమెంటు సభ్యులకు వినతిపత్రాలు

### మండల అధ్యక్షులు గౌరవరం గోపాల్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



టిఎస్ యుటిఎఫ్.సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) పిలుపు మేరకు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ మరియు అన్ని జిల్లాల, మండలాల కమిటీలు నవంబర్ 25 న ప్రధాన మంత్రికి వినతి పత్రాలు ఇ మెయిల్/ పోస్ట్ ద్వారా పంపనున్నారు. ఈ నెలాఖరులోగా రాష్ట్రంలోని లోక్ సభ, రాజ్యసభ సభ్యులను కలిసి వినతి పత్రాలు అందజేస్తారని టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్ , ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీమొద్దీన్ తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా తీర్పుపై సమీక్షకోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని, సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పిస్తామనే భరోసా కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్సీటిఈ నోటిఫికేషన్ ప్రకారమే 2010 ఆగస్టు 23 కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని పేర్కొన్నందున గత 15 సంవత్సరాలుగా టెట్ వ్రాయాలనే ఆలోచన చేయలేదని, డిఎస్సీ పరీక్ష వ్రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఇప్పుడు అర్హత పరీక్ష వ్రాయాలనడం హాస్యాస్పదమని టిఎస్ యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సీనియర్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపునిస్తూ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చట్టం చేయాలని, అందుకు పార్లమెంటు సభ్యులు అందరూ తమ వంతు కృషి చేయాలని గౌరారం గోపాల్, ఎండి అల్లిమొద్దీన్ డిమాండ్ చేశారు.

## రోడ్లపై ధాన్యం ఆరబెట్ట వద్దుబీ ఎస్సై రామారావు

**నీలగిరి వార్త వైరా:/**




రైతుల పండించిన తమ ధాన్యాన్ని రోడ్లు పై ఆరబెట్టుద్దని వైరా ఎస్సై రామారావు హెచ్చరించారు. పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టిన వాటిమీద నల్ల పట్టాలు కప్పి ఉంచడం వల్ల రాత్రివేళలో వాహ నాదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ధాన్యాన్ని గ్రామాలలో', యార్డుల్లోని ఖాళీ స్థలాలను వినియోగించుకోవాలని సూచించారు . ప్రజల భద్రత అందరు బాధ్యత అని ఆయన గుర్తించారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి







**లగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం కొడంగల్ నియోజకవర్గంలో రూ.103 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రూ. 5.83 కోట్లతో నియోజకవర్గంలో 28 అంగన్వాడీ భవనాల నిర్మాణం, రూ. 5.01 కోట్లతో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణం, రూ. 3 కోట్లతో నియోజకవర్గంలో 10 జిపి భవనాల నిర్మాణం, రూ. 3.65 కోట్లతో బంజారా భవన్ కోసం అదనపు సౌకర్యాలు (కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా మరియు విద్యుదీకరణ),రూ. 1 కోటితో కొడంగల్లో ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌కు శంకుస్థాపన, రూ. 1.30 కోట్లతో అగ్నిమాపక కేంద్రం నిర్మాణం.రూ. 1.40 కోట్లతో కొడంగల్‌లో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, రూ. 4.91 కోట్లతో కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు కాంపౌండ్ వాల్స్ నిర్మాణం,రూ. 4.45 కోట్లతో సిసి రోడ్లు భూగర్భ డ్రైనేజీలు (యుజిడిలు) నిర్మాణం, రూ. 2.95 కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్వాడీ కేంద్రాలు మరియు గ్రంథాలయ భవనాల ప్రారంభం, రూ.60 కోట్లతో కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణ,రూ. 5 కోట్లతో గెస్ట్ హౌస్ నిర్మాణం, రూ. 4.50 కోట్లతో కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో కొత్త అభివృద్ధి పనులు చేపట్టేందుకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రాల్లోని కోటి మంది ఆడపడుచులను గౌరవించే విధంగా నాణ్యమైన చీరలను అందించడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే దిశగా ప్రతి సంక్షేమ కార్యక్రమాలను ఆడపడుచుల పేరుననే చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజాపాలన వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మహిళలు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకోవడం, ఆర్టీసీ లో అద్దె బస్సులు నడిపించే విధంగా వెయ్యి మంది మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించుకునేందుకు సహకరించడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని, 200 యూనిట్ల వరకు ఉచిత వి విద్యుత్తును అందించడం జరుగుతుందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొడంగల్ నియోజకవర్గాన్ని పారిశ్రామిక, విద్యా రంగాల్లో అభివృద్ధి చెందే దిశగా కృషి చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా మైనార్టీ శాఖ ద్వారా 625 లబ్ధిదారులకు ఆర్థిక సహాయ నిమిత్తం వికారాబాద్ , నారాయణపేట జిల్లాలోని కొంతమంది లబ్ధిదారులకు పౌల్ట్రీ, గొర్రెల ఫామ్ ఏర్పాటు నిమిత్తం ఆర్థిక సహాయ చెక్కులను ముఖ్యమంత్రి అందజేశారు. కార్యక్రమంలో భాగంగా మహిళా శక్తి పథకంలో భాగంగా మద్దూరు మండల మహిళా సమాఖ్య సౌజన్యంతో నడపనున్న ఆర్టీసీ బస్సును ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల సభ్యులకు 300 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును ముఖ్య మంత్రి అందజేశారు. కొడంగల్, కోస్గి, మద్దూర్,బొంరాస్ పేట, దౌల్తాబాద్, గుండుమల్, కొత్తపల్లి, దుద్యాల మండలాలలో అక్షయపాత్ర వారు మధ్యాహ్న భోజనంఅందిస్తున్న హరే కృష్ణ ఫౌండేషన్ కిచెన్‌షెడ్ కు భూమి పూజ చేశారు. అక్షయ పాత్ర ద్వారా 312 పాఠశాలల్లోని 28 వేల విద్యార్థులకు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పోలీస్ హౌసింగ్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, శాసన సభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు రాజేశ్వర్ రెడ్డి, విజయ కుమార్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీకై జైన్, నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నా యక్, వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడా ప్రత్యేక అధికారి వెంకట్రెడ్డి, అక్షర పాత్ర ఫౌండేషన్ చైర్మన్ సత్యగౌడ చంద్రప్రభు దాస్ జీ తో పాటు వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకులను ప్రశ్నిస్తేనే ప్రజాస్వామ్యం మనుగడలో ఉంటుంది

### అంబటి నాగయ్య

### తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు

**భీమదేరిపల్లి మండల నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి నవంబర్ 24 )**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ఏ కెవిఆర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని సోమవారం రోజున పురస్కరించుకొని ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగయ్య విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ భారత రాజ్యాంగ యొక్క విశిష్టత , హక్కులు బాధ్యతలు మరియు రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాలపై విద్యార్థులతో చర్చిస్తూ నేటి యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా విద్య వైపు ప్రయాణించాలని అన్నారు, విద్యావేత్తలుగా ఎదగాలని ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని అవగాహన చేసుకోవాలని అంతేకాకుండా ఇతరులకు సైతం అవగాహన చేసే విధంగా ఉండాలని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పాలకులను ప్రశ్నిస్తేనే ప్రజాస్వామ్యం మనలో ఉంటుందని రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్పమేధావిగా గొప్పకొనియాడారు మహనీయుల యొక్క ఆలోచన విధానాలను,వారి ఆశయాలను కొనసాగించాలని భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ డ్యాగాల సారయ్య మాట్లాడుతూ మానవ శరీరంలో గుండె ఎంత ముఖ్యమో భారత రాజ్యాంగం కూడా భారతదేశానికి అంతే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, ఏ కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ప్రొఫెసర్ వీరన్న నాయక్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, తూముల సదానందం,చుంచు ఐలయ్య, గాండ్ల పద్మ, రేణిగుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి,తాళ్లపల్లి ఆశీర్వాదం, లక్ష్మణ్ గౌడ్, వేముల జగదీష్, నాగిళ్ల సారయ్య, నాగిళ్ల చందర్,నాగిళ్ల శ్రీకాంత్, సిద్ధమల్ల రమేష్, ఎదలాపురం తిరుపతి, పెట్టెం కుమారస్వామి, ఒగ్గె శేఖర్,సిద్ధమల్ల శ్రీనివాస్, పోతునూరి సత్యనారాయణ, గొర్రె తామస్, తాళ్లపల్లి ఐలయ్య, తాడూరి చిరంజీవి, బుసమల్ల రాజు, రేణికుంట్ల ప్రసాద్,మ్యాక స్వామి, ఎల కిరణ్, తాడురీ చిరంజీవి, ఏకేవీఆర్ మరియు ఎస్ఆర్ టి అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మహిళల అభివృద్ధిని కోరుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ఒకటవ,రెండవ సంఘ బంధాల ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణి

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: నవంబర్ 24:**

మునగాల: మండల పరిధిలోని కలకోవ గ్రామంలో, ఒకటవ సంఘబంధం, మరియు రెండవసంఘ బంధం అధ్యక్షురాలు, పనస లక్ష్మి శంకర్, పనస రవీణ విజయ్, ల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వం మహిళల అభివృద్ధిని కోరుకుంటుందని అందుకే మహిళలకు పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు, సోమవారం మండల పరిధిలోని,కలకోవ,గ్రామంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు చీరెల పంపిణీ చేసి మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలో భాగంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లాంటి అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరు మీద ప్రవేశ పెట్టడం జరిగిందని అదేవిధంగా రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఉచితంగా చీరెలు పంపిణీ చేయడం గర్వించదగిన విషయం అన్నారు గత ప్రభుత్వం అందించిన నాసిరకం చీరెలు కాకుండా నాణ్యమైన చీరెలు అందిస్తుందని మహిళలు ఈ చీరెలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బంగరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పనస విజయ్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పనస శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామం మాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు గౌడ్, మాజీ ఎంపీటీసీ గన్న భవాని నరసింహారావు, పనసఅంజయ్య,దొంతగాని రవిబాబు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, బుర్రి బాబు, కాసాని ముత్తయ్య, ఈ.బి.కే. పనస లక్ష్మయ్య మహిళలు, తదితరులు, పాల్గొన్నారు....



# బీసీ నేతలరా ఉద్యమాలకు సిద్ధం కండి...!

**ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టండి.. బిసి నాయకులకు పిలుపునిచ్చిన ఆర్ కృష్ణయ్య. బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్..**

హైదరాబాద్ నీలగిరి వార్త..

తెలంగాణ రాష్ట్ర బి సి జేఏసీ పిలుపు మేరకు సోమవారం దేశోద్ధారక భవన్ లోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా బీసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య.భేరి రాంచందర్ యాదవ్ ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీల వాటా దక్కే వరకు పోరాటమాగదని ఆర్ కృష్ణయ్య వ్యాఖ్యానించారు, సమావేశానికి హాజరైన బీసీ నేతలు తమ వాట తమకు దక్కేంతవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం కార్యచరణ ఏర్పాటు



చేసిప్రణాళిక బిసి సంఘాలకు బీసీ కుల సంఘాలకు తెలియజేయడం జరిగింది. బీసీలు ఐకమత్యంగా ఉండాలని లోకల్ బాడీ స్థానిక ఎన్నికల్లో మన ఓట్లతో మనం నాయకులను ఎన్నుకోవాలని గ్రామాల నుండి పట్టణం వరకు ప్రజలకు బీసీలకు మద్దతుగా ఉండాలన్నారు. అనేకమంది బీసీ నాయకులు బీసీ కార్యకర్తలు, అభిమానులు 33 జిల్లాల నుండి పాల్గొని తమ తమ అభిప్రాయాలను ఆర్ కృష్ణయ్యకు తెలిపారు. ఈ విషయమైనా స్పందిస్తూ ఆర్ కృష్ణయ్య ఉద్యమమే ఊపిరిగా ఈ విషయము పై స్పందిస్తూ ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటం దిశగా ముందుకెళ్లి కార్యచరణలో పేర్కొన్న విధంగా రోడ్లు దిగ్బంధం చేయడం. నిరాహార దీక్షలు అదేవిధంగా అన్ని విధాల పోరాటం చేద్దామని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులతో పాటు బేరి రామచంద్ర యాదవ్. బృందం కూకట్ పల్లి కెపిహెచ్ నాయకులు వెంకటయ్య యాదవ్ వెంకటసుబ్బయ్య, నాగరాజు, హరికృష్ణ చారి, భట్టు రాజు, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణానికి భూమి పూజ

**రాష్ట్ర ప్రభుత్వం రూ 50 కోట్లతో పాఠశాల,కళాశాల నిర్మించెందుకు శ్రీకారంప్రస్తుత నిర్మించబోయే కొత్త పాఠశాల భవనం చారిత్రాత్మక గల రాజ భవన నిర్మాణ శైలిని పోలి వనపర్తి స్థానిక శాసన సభ్యులు తుడిమేఘా రెడ్డి**

నీలగిరి వార్త నవంబర్ 24 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్ది గారి రంజిత్ కుమార్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యం లోని ప్రజా ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని వనపర్తి స్థానిక శాసన సభ్యులు తుడిమేఘా రెడ్డి అన్నారు.సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట మెడికల్ కాలేజీ సమీపంలో 20 ఎకరాలలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనులకు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితోకలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని బాలుర కళాశాల మైదానంలో నూతన ప్రభుత్వ పాఠశాల. జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.వనపర్తి స్థానిక శాసన సభ్యులు తూడిమేఘారెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుములరేవంత్ రెడ్డి చదువుకున్న పాఠశాల,కళాశాలను రాష్ట్రానికె తలమానికంగా తీర్చిదించడంకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ?50 కోట్లు నూతన భవనాలను నిర్మించెందుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.ప్రస్తుత నిర్మించబోయే కొత్త కొత్త పాఠశాల భవన నిర్మాణం వనపర్తిలో ఉన్నంత చారిత్రాత్మక రాజ భవన నిర్మాణ శైలిని పోలి ఉంటుం



దనిఆన్నారు.రాబోయే సంవత్సర కాలంలో ఈపాఠశాల భవన నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటు లోకి తెచ్చే విధంగా పనులు ముమ్మరం చేయా లని కాంట్రాక్టర్లను సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి స్థానిక శాసన సభ్యులు తూడిమేఘా రెడ్డి.జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి.మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్. తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ కమిషనర్ సాబీర్ అలీని తక్షణమే బదిలీ చేయాలి

**జె ఏ సి ఆధ్వర్యంలో పిర్యాదు**

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుత కమిషనర్ సాబీర్ అలీ అక్టోబర్ 2024లో అర్హతలు లేకుండానే బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల్లో భారీ అవినీతి, అక్రమాలు కొనసాగుతున్నాయి. తనకు అనుకూల వ్యక్తులను అధికార పదవుల్లో నియమించుకొని ఉద్యోగుల సిండికేట్‌ను ఏర్పాటు చేసి కార్పొరేషన్‌ను దివాలా తీయించే స్థాయిలో పాలన చేస్తున్నారని జేఏసీ నాయకులు ఆరోపించారు. సానిటేషన్, డ్రైనేజ్, డంపింగ్ యార్డ్ నిర్వహణ పూర్తిగా దుర్భలమై, పార్కులు రోడ్లు ఆక్రమణల నుంచి కాపాడడంలో విఫలమైన సాబీర్ అలీ అత్యంత అసమర్థతతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేషన్‌కు చెందిన ప్రభుత్వ స్థలాలను కూడా రక్షించడంలో నిర్లక్ష్యం కారణంగా అనేక సమస్యలు నెలకొన్నాయి.ఈ నేపథ్యంలో జేఏసీ తరఫున అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి గారికి ప్రజావాణిలో ఫిర్యాదు అందజేస్తూ ప్రస్తుత కమిషనర్ సాబీర్ అలీని వెంటనే బదిలీ చేయాలని,తెలంగాణ మున్సిపల్ చట్టం-2019 ప్రకారం గ్రూప్%-%1 లేదా ఐఏఎస్ అధికారులు మాత్రమే కమిషనర్‌గా నియమించాల్సిందిగా,గత ఏడాది కాలంలో జరిగిన అన్ని అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు ఆకుల సతీష్ మాట్లాడుతూప్రగతి నగర్‌లో ఇప్పటికే ధర్నా చేసి, సీడీఎంఏ కార్యాలయంలో ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారుల నుంచి స్పందన లేకపోవడం విచారకరమన్నారు. సాబీర్ అలీ వంటి అర్హతలేని అధికారిని కొనసాగిస్తే వచ్చే డిసెంబర్‌లో కార్పొరేషన్ ప్రజలతో కలిసి మున్సిపల్ ఆఫీస్‌ను ముట్టడించాల్సి వస్తుందని హెచ్చరించారు.హిందూ వైకుంఠధామం భూకేటాయింపు వివాదంపై స్పందన2022లో ప్రభుత్వం హిందూ వైకుంఠధామం కోసం సర్వే నెం. 186లో 3.20 ఎకరాలు కేటాయిస్తామని ఉత్తర్వులు ఇచ్చినా, ఇప్పటివరకు కేవలం



1.20 ఎకరాలు మాత్రమే కేటాయిస్తామని అధికారులు చెప్పడం అన్యాయం అని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.అదే సమయంలో ముస్లింలకు మాత్రం రెండు ఎకరాలు అత్యంత వేగంగా కేటాయించి అభివృద్ధి జరపడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, హిందువులపై ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే వివేకానంద వివక్ష చూపుతున్నారని ఆరోపించారు.సర్వే నెంబరు 186లో భూమి అందుబాటులో లేకున్నా, పక్కనున్న సర్వే నెంబర్లు 343, 346 నుంచి మొత్తం 3.20 ఎకరాలు కేటాయించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు అమలేశ్వరి, నల్ల జై శంకర్ గౌడ్, కంది శ్రీరాములు, పులి బలరాం, భీమ్ రాజు, అరుణ్, శ్రీనివాస్, కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, శంకర్ రెడ్డి, సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మండల బాలల పరిరక్షణ కమిటీ

**బాల్య వివాహాలు బాలల అక్రమ దత్తత పై పరిరక్షణ కమిటీ**

దేవరకొండ నీలగిరి వార్త

ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ ఆధ్వర్యంలో ఎంపీడీవో అధ్యక్షతన మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమం బాల్య వివాహాలు, బాలల అక్రమ దత్తత, మాదక ద్రవ్యాల వినియోగం ,బాలలపై లైంగిక వేధింపులు వంటి బాలల సమస్య లను అధిగమించుటకై మండల స్థాయి లలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీమతి చంద్రకళ మాట్లాడుతూ ఎక్కడైనా బాల్యవివాహాలు, అక్రమ దత్తత వంటి సమస్యలు వచ్చిన ప్పుడు అందరం కలిసికట్టుగా పనిచేయా ల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియపరిచారు, తాసిల్దార్ మధుసూ దన్ రెడ్డి మాటాడుతూ కుటుంబ పరిస్థి తుల కారణంగా చదువు మానేసి అవకా శం ఉన్న బాలలు బాల్యవివాహాలు జరిగే ఆస్కారం ఉన్న కుటుంబాలపై ప్రత్యేకంగా పెట్టాలని తెలియపరిచారు, ఎంపీడీవో పార్వతి మాట్లాడుతూ బాలల హక్కులకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి, గ్రామాన్ని బాలుల స్నేహపూర్వక గ్రామంగా మార్చేందుకు కృషి చేయాలి ప్రతి గ్రామ సభలో పిల్లల గురించి చర్చించేలా చూడాలి అని తెలియజేశారు, ఎంఈఓ మత్రు నాయక్ మాట్లాడుతూ ఆరేండ్లకు పైబడిన బాలలందరూ బడికి వెళ్లేలా చూడాలని, బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారిని తిరిగి బడిలో చేర్పించాలని, పిల్లలు ఇంటి పనులు వ్యవసాయ పనులు సహా ఎటువంటి పనులు వెళ్లకుండా చూడాలని తెలియపరిచారు,డిసిపియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అంజలి రమణి బాలలపై లైంగిక వేధింపులు మరియు బాలల హక్కుల ఉల్లంఘటనలు జరిగిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 మరియు పోలీస్ హెల్ప్ లైన్ 100కు ఫోన్ చేయాల్సిందిగా తెలియపరిచారు...స్టేషన్ హౌస్ ఆఫీసర్ మౌనిక మాట్లాడుతూ అక్రమ రవాణా, బాల్యవివాహాలు శిశు విక్రయాలు జరిగితే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు తీసుకోవడం వివరించారు, ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సాగర్ నాయక్ , యువజన సంఘం నాయకులు కొర్ర రామ్



సింగ్ , ముకురోజు రాజు, హెల్త్ సూపర్వైజర్ సఫియా , ఏఎన్ఎం అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎన్ . రాధా, డి. చిట్టెమ్మ, ఎం. విజయలక్ష్మి, మెప్మా కోఆర్డినేటర్ జగమంతు ,స్కూల్ టీచర్లు , బాల బాలికలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# తపస్ నవాబ్ పేట్ మండల అధ్యక్షులుగా

**సి. రాజేందర్ , ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వికారాబాద్ మండల నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్నికలు వికారాబాద్ జిల్లా ఎన్నికల అధికారి చంద్రమౌళి సమక్షంలో స్థానిక తపస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులుగా సి. రాజేందర్ (ఎం.పి.పి.ఎస్. మాదిరెడ్డి పల్లి) ప్రధాన కార్యదర్శి గా శ్రీరామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొత్తగడి అంజిరెడ్డి మాట్లాడుతూ తపస్ విద్యారంగా సమస్యలు సాధించడం



తోపాటు విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేలా బాధ్యతాయుతంగా పనిచేస్తుందని తెలియజేస్తూ నూతనంగా ఎన్నిక అయిన మండల బాధ్యులు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి సంఘాన్ని మరింత విస్తరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు అనంత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోమ కమల్ రెడ్డి, నియోజక వర్గ కన్వీనర్ ప్రసాద్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా సెక్రెటరీగా ఎన్నిక

దేవరకొండ నీలగిరి వార్త



తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఐ ఎన్ టి యు సి -327 యూనియన్ నల్గొండ జిల్లా సెక్రటరీగా ఎండీ. నిరంజన్ అలీ నియామకం కాబడినట్లు జిల్లా నాయకులు తెలిపారు. ఎండి నిరంజన్ అలీ ప్రస్తుతం దేవరకొండలో లైన్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ గతంలో వివిధ బాధ్యతలు నిర్వర్తించారని ఆయన సేవలను మరింత విస్తృత పరచడం కోసం జిల్లా సెక్రటరీగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన బాధ్యతలను బాధ్యతాయుతంగా పనిచేస్తూ 327 బలోపేతంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయన నీకం నియామకం పట్ల దేవరకొండ 327 యూనియన్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జగన్నాధపురం గ్రామంలోఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ

**ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్.బుంగరాజు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 24

మునగాల: మండల పరిధిలోనిజగన్నాధపురం గ్రామంలో ఇందిరామహిళా శక్తిచీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ బుంగరాజు..గ్రామకార్యదర్శి జెట్టి అనిత..డీలర్ గడ్డం చంద్రకళ..వి బీకే.గడ్డం గంగ.. మహిళా మండలి సభ్యురాలు.వెంపటి ప్రమీల.మరియు మాజీ సర్పంచ్ నల్లమాధ మల్సూ ర్..వీరబోయిన గురవయ్య.ఎల్లావుల మల్లయ్య..మాజీ సర్పంచ్ ఎస్కే సైదా ఖాజాబీ..ఎస్కే కతీజా బేగం ఎస్కే సొందు బీకాగితాల నాగమణి.వెంపటి బొందమ్మ.నల్ల మాద వీరమ్మ.అమర గానినాగలక్ష్మి. వీరబోయిన గురవమ్మ. కన్నబోయిన ఎల్లమ్మ.నలమాధ పెద్ద వీరమ్మ. .గ్రామపంచాయతీ.. సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# కొత్తపల్లి జ్యోతి మృతి బాధాకరం .ఆర్.ఎస్.పార్టీమండల ఉపాధ్యక్షులు సోమపంగు సైదులు

**కొత్తపల్లి జ్యోతి దశదిన కర్మకు హాజరై నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 24

మునగాల: మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఇటీవల కాలంలో కొత్తపల్లి పాపయ్య భార్య కొత్తపల్లి జ్యోతి అనారోగ్యంతో మరణించింది,వారిదశదినకర్మకు, బి.ఆర్.ఎస్. పార్టీమండల ఉపాధ్యక్షులు సోమపంగు సైదులు, సూర్యాపేట కవిసాగర్ హాస్పిటల్ డాక్టర్ విద్యాసాగర్, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ కొత్తపల్లి రామయ్య, ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి.జిల్లా ప్రధానకార్యదర్శిలు కొత్తపల్లి అంజయ్య,పాతకోట్ల నాగరాజు, లు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు,ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# యువత డ్రగ్స్ బారిన పడకుండా క్రీడలను అలవాటుగా మార్చుకోవాలి- మధు యాష్కి గౌడ్

**క్రీడా పాలసీతో క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది**

**నాగోల్ లో జీఎస్ కే స్పోర్ట్స్ ఎరినాను ప్రారంభించిన మధుయాష్కి గౌడ్**

**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 23):**

నాగోల్ లోని సంస్కృతి వరల్డ్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జీఎస్ కే స్పోర్ట్స్ ఎరినాను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కొత్తపేట కార్పొరేటర్ పవన్ కుమార్ గార్లతో కలిసి పలు క్రీడలను ఆడారు. ఈ సందర్భంగా మధు యాష్కి మాట్లాడుతూ.. విద్యార్థులను చిన్నప్పటినుంచే క్రీడలు వైపు మళ్ళించాలని పేర్కొన్నారు. యువత డ్రగ్స్ బారిన పడుతున్న నేటి కాలంలో వారు క్రీడలను అలవర్చుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తుందని స్పోర్ట్స్ పాలసీని రూపొందించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బొగ్గారపు శరత్, స్పోర్ట్స్ ఏరీనా నిర్వాహకులు గిరిధర్ , కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు పెద్ద అంబర్ పేట్ నూతన ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 23):**

నేడు సోమవారం ఉదయం 10:00"గ లకు హయత్ నగర్- కుంట్లూరు రోడ్డులో నూతనంగా నిర్మించిన పెద్ద అంబర్ పేట్ నూతన ఎక్సైజ్ స్టేషన్ ను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారని హయత్ నగర్ ఎక్సైజ్ సిఐ ధనవంత్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.



# డి పోచంపల్లి డబల్ బెడ్ రూమ్ సముదాయ నివాసితులు సమస్యల పరిష్కారానికి భరోసా ఇచ్చిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం డి పోచంపల్లి డబల్ బెడ్ రూమ్ సముదాయంలో నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడి అసోసియేషన్ సభ్యులు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ నివాసితులని ఉద్దేశించి భూపతి రెడ్డి మాట్లాడుతూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా ఇంచార్జ్ మినిస్టర్ శ్రీధర్ బాబు గారికి తెలియపరిచి సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, జక్కుల మల్లేష్, రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ ఓబీసీ డిపార్ట్మెంట్ భరత్ గౌడ్, డిపోచంపల్లి డబల్ బెడ్ రూమ్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు సురేష్, జనరల్ సెక్రెటరీ నగేష్ మరియు కమిటీ సభ్యులు, నివాసితులు పాల్గొన్నారు.



# బతుకమ్మ బండ,కె ఎం పాండు బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పించండి

**ప్రజావాణి లో పిర్యాదు చేసిన బి ఆర్ ఎస్ నాయకులు చెట్ల వెంకటేష్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

గాజుల రామారం 125 డివిజన్ లో బతుకమ్మ బండ మరియు కె ఎం పాండు బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సోమవారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి బి ఆర్ఎస్ నాయకులు అడ్వకేట్ కమలాకర్ . బతుకమ్మ బండ బి ఆర్ ఎస్ నాయకులు చెట్ల వెంకటేష్ లు కలిసి వినతి పత్రం అందజేశారు. బతుకమ్మ బండ. పాండు బస్తిలలో గత కొన్ని సంవత్సరాల నుంచి రోడ్లు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎవరు స్పందించ లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. రాత్రివేళ సమయంలో ద్విచక్ర వాహనదారులు జారిపడి ప్రమాదాల బారిన పడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూసఖాన్ మరియు స్థానిక బస్తీ పెద్దలు పాల్గొన్నారు.




# వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాలలో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 23):**

హయత్ నగర్ వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాల 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హయత్ నగర్ పరిసర ప్రాంతాల పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించే ఉద్దేశంతో కట్టా థామస్ సార్ 25 సంవత్సరాల క్రితం వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లెప్రసీ వ్యాధి అంటేనే చీదరించుకునే రోజుల్లో వారిని అక్కున చేర్చుకొని వారికోసం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని శాంతి నగర్ కాలనీ, పసుమాములలో సొంత ఖర్చులతో ఇండ్లు కట్టించి, వారి పిల్లలకు ఉచిత విద్యను అందించిన గొప్ప వ్యక్తి థామస్ అని కొనియాడారు. వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాల అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు అని, ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ విద్యను అభ్యసించిన అనేక మంది విద్యార్థిని, విద్యార్థులు గవర్నమెంట్, ప్రైవేట్ ఉద్యోగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. అలాగే విద్యతోపాటు ఆటలలో కూడా విద్యార్థులను ప్రోత్సహించాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. తమ సహకారం ఈ కళాశాలకు ఎల్లప్పుడూ ఉంటుందని వారు తెలిపారు. సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా కళాశాల విద్యార్థులచే నిర్వహించబడిన




సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ ఎబినేజర్ థామస్, బోర్డు మెంబర్ ఇజ్రైయల్, సిఎఫ్ఓ స్వరూప కుమార్, ప్రిన్సిపల్ సునీత వినయ్, సీనియర్ లెక్చరర్ వెంకటరమణారెడ్డి, పెద్ద అంబర్పేట్ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, పిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ , పెద్ద అంబర్పేట్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిద్దెంకి కృష్ణారెడ్డి, కాంగ్రెసు పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, శ్రీనివాస్ అడ్వకేట్,గజ్జి శ్రీనివాస్ , యూత్ కాంగ్రెస్ నాయకులు పాలడుగు నాగార్జున, పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, పలు పార్టీల రాజకీయ నాయకులు, యాజమాన్యం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా నూతన ఎస్పీ గా సునీత రెడ్డి

**అవినీతి అనైతిక కార్యకలాపాల పైన కఠిన చర్యలు తీసుకుంటాం**

**ప్రత్యేకంగా మహిళలు పిల్లల రక్షణ ఆధునిక పోలీసింగ్ విధానం వంటి అంశాల పైన ప్రత్యేక దృష్టి**

**వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**

**నీలగిరి వార్త నవంబరు 24 వనపర్తి**

**జిల్లా ప్రతినిధి పెద్దిగారి రంజిత్ కుమార్**

వనపర్తి జిల్లా నూతన ఎస్పీ గా సునీత రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకంగా మహిళలు పిల్లల రక్షణ ఆధునిక పోలీసింగ్ విధానం వంటి అంశాల పైన దృష్టి పెడతామని డ్రగ్స్ సహిత వనపర్తి జిల్లాగా తీర్చిదిద్దడానికి శక్తివంతం లేకుండా కృషి చేస్తామని అన్నారు. నేరాలు అవినీతి అనైతిక కార్యకలాపాల పైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వీటితోపాటు రోడ్డు ప్రమాదాలు ఆన్లైన్ బెట్టింగ్ వంటి చర్యలకు పాల్పడితే శిక్షలు తప్పవని ఆమె హెచ్చరించారు. జిల్లాలో ప్రజలకు మరింత చేరువగా ఉండే పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తామని పారదర్శక పాలన సమర్థమైన నీర నివారణ,సాంకేతిక ఆధారిత సమాచారం వ్యవస్థతో పోలీసు విభాగాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రజలకు స్పష్టమైన న్యాయం వేగవంతమైన సేవ భద్రతాభావం కల్పించడంలో పోలీస్ శాఖ ప్రధాన కర్తవ్యంగా ఇందు కోసం జిల్లాలోని పోలీసు వ్యవస్థ సిబ్బంది పనిచేయాలని సూచించారు. అంతేకాక డ్రగ్స్ మాఫియా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అవినీతి అసాంఘిక ప్రవర్తనపై రాజీలేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. వనపర్తి ప్రజల గౌరవం భద్రత ప్రశాంతత మొదటి ప్రాధాన్యతగా పనిచేస్తామని మహిళలు పిల్లలు భయం లేకుండా నిర్భయంగా జీవించే వాతావరణం కల్పించే బాధ్యత పోలీస్ శాఖ తీసుకుంటుందని అన్నారు. చట్టం ముందు అందరు సమానమే కాబట్టి ప్రజల లో నమ్మకం పెరిగినప్పుడే సమర్థ ప్రభావితమైన పోలీస్ సింగ్ వ్యవస్థ సాధ్యపడుతుందని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపరంగా ఒక ఆదర్శ జిల్లాగా వనపర్తిని తీర్చిదిద్దుతామని ఎస్పీ సునీత రెడ్డి వెల్లడించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీని వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. ఆ తర్వాత జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసులతో గౌరవ వందనం స్వీకరించి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసులు సర్కిల్ ఇన్స్పెక్టర్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.








# శేరిలింగంపల్లి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పాఠశాల నిర్మాణం

**స్థలం మంజూరు చేయాలని హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని కోరిన పిఏ సి చైర్మన్ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయినది. పాఠశాల నిర్మాణం కొరకు హెచ్ఎండిఏ పరిధిలోస్థలం మంజూరు చేయాలని హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని కోరిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. అమీర్ పెట్ లోని హెచ్ఎండిఏ కార్యాలయంలో హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం కు ?200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయినది. పాఠశాల నిర్మాణం కొరకు హెచ్ఎండి ఏ పరిధిలోస్థలం మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో రూ.200కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా మన శేరిలింగంపల్లి నియోజకవర్గనికి అవకాశం లభించింది. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అడగగానే రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకొరకు బడ్జెట్ కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నా తరపున నియోజకవర్గ ప్రజానీకం తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి రూ. 200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలుతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. కావున నియోజకవర్గ పరిధిలోని హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న స్థలం ను పాఠశాల నిర్మాణం కోసం కేటాయించాలని, హెచ్ఎండిఏ కమిషనర్ ని కోరడం జరిగినది అని, అన్ని హంగులతో సకల సౌకర్యాలతో పాఠశాల ను నిర్మించడం జరుగుతుంది అని, కావున సరిపడా స్థలం కేటా యించాలని కమిషనర్ ను పి ఏ సి చైర్మన్ గాంధీ కోరడం జరిగినది. దీనికి స్పందించిన హెచ్ ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సానుకూలంగా స్పందించడం జరిగినది. శేరిలింగంపల్లి నియోజకవర్గం విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి. పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మా నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉంది. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరులో కీలకపాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వానికి మా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలతరుపున, మా తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాము,అని ఈ పాఠశాల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను పొందుతారని,ఇది నియోజకవర్గ భవిష్యత్తు తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాది కానుందని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.



# హయత్ నగర్ లో ఘనంగా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్24):**

హయత్ నగర్ లో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ప్రారంభో త్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్టేషన్ ప్రారంభించారు. పెద్ద అంబర్పేట్, హయత్ నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు హయత్ నగర్ లో ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. హయత్ నగర్ లో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ప్రారంభించుకోవడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖ పాత్ర కీలకం అన్నారు. కల్తీ మద్యం, గంజాయి, డ్రగ్స్ వల్ల సమాజం చెడిపోతుందన్నారు. వీటిని పూర్తిగా అరికట్టాల్సిన బాధ్యత పోలీస్ శాఖతో పాటు ప్రజలందరిపై ఉందన్నారు. గంజాయి, డ్రగ్స్ మత్తులో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే ఎవరైనా సరే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ శాఖ డివిజన్ డిప్యూటీ కమిషనర్ దశరథ మాట్లాడుతూ..ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఈ స్టేషన్ నిర్మాణానికి సహకరించిన రెవెన్యూ, పోలీస్, అన్ని శాఖల వారికి ఎక్సైజ్ ఉన్నతాధికారులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ స్టేషన్ ప్రారంభం వల్ల ప్రజలకు ఎక్సైజ్ శాఖ సేవలు మరింత చేరువవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ డిస్ట్రిక్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఉజ్వల రెడ్డి, హయత్ నగర్ తహశీల్దారు కె జానకి, అబ్దుల్లాపూర్మెట్ తాసిల్దార్ సుదర్శన్ రెడ్డి , గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి,తుర్కయంజాల్ మాజీ మున్సిపల్ వైస్ గుండ్లపల్లి హరిత దన్ రాజు గౌడ్, పెద్ద అంబర్ పేట మాజీ మున్సిపల్ చైర్మన్ పండుగుల జయశ్రీ రాజు, పెద్ద అంబర్ పేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిద్దెంకి కృష్ణా రెడ్డి, వనస్థలి పురం ఏసిపి కాశిరెడ్డి, హయత్ నగర్ సిఐ పల్స నాగరాజు గౌడ్, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఎస్ఐ లు సరళ, నెక్కిరాం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 46 కాఫీలను దగ్ధం చేసిన -బీసీ జేఏసీ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డు లో ఉన్న పూలే విగ్రహం వద్ద స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 46 పత్రులను, జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. కార్యక్రమం లో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలకు అన్యాయం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా అధికారంలోకొచ్చి రెండు సంవత్సరాలు కాలయాపన చేశారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచించి తూతూ మంత్రంగా ఇచ్చినట్టు ఉండాలి, అవి రాకుండా ఉండాలని కుట్రపూరితంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి రాజ్యాంగబద్ధంగా వెళ్లకుండా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపచేసుకొని గవర్నర్ కు పంపి చేతులు దులుపుకున్నాడని తెలిపారు. బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టించడానికి ఢిల్లీకి అఖిలపక్ష నాయకులను తీసుకెళ్లి ప్రధాని మోడీని ఒప్పించడానికి ఏలాంటి కృషి చేయకుండా బీసీలను మోసం చేశాడని, ఎన్నోసార్లు ఢిల్లీకి వెళ్లి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా బీసీ రిజర్వేషన్లను బిల్లుపై ప్రధానమంత్రి దృష్టికి తీసుకు రాలేదని అన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న 46 జీవో రద్దుచేసి హైకోర్టు తీర్పు వచ్చేవరకు గ్రామపంచాయతీ ఎన్నికలను వాయిదా వేయాలని, రెండు సంవత్సరాలు నుండి నిర్వహించని ఎన్నికలు ఈ నెల రోజులు వాయిదా వేయడానికి పోయేది ఏముందని ప్రశ్నించారు. ఈ 46 జీవో ద్వారా బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, 18% కూడా దక్కడం లేదని 46 జీవో రద్దు చేయకుండా, పార్టీ పరంగా 42 శాతం ఇస్తామని సాకు చూపించి ఎన్నికలకు పోతామంటే, ఊరుకునేది లేదని అన్నారు. ఈ రిజర్వేషన్లలో బిజెపిని మొదటి ముద్దాయిగా నిలబెట్టేది పోయి,



అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకపోకుండా 46 జీవోను తీసుకొచ్చి ఇప్పుడు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ముద్దాయిగా నిలబడడం జరిగిందని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు మేమున్నామని చెప్పుతూ బిసి వ్యతిరేక విధానాలతో తెలంగాణలో బీసీలను రాజకీయంగా అణచివేసి, సమాధి చేస్తు తెలంగాణలో రెడ్లను అధిక శాతం సర్పంచులను చేయాలని కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నారబోయిన వెంకట్ యాదవ్, యాతాకుల రాజయ్య, దాసరి దేవయ్య, బండపల్లి శ్రీనివాస్, చిలివేరు నరసింహారావు, దాసరి వెంకన్న యాదవ్, జంపాల వెంకటేశ్వర్లు, దైద వెంకన్న, కందాల భాస్కర్, పల్స సైదులు, తన్నీరు వాసుదేవ్, కోడి లింగయ్య యాదవ్, బైరు విజయకృష్ణ, కటకం రమేష్, జక్కుల రామచందర్ యాదవ్, కోడిదల రాంబాబు, గంగాధర జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

# గండూరి ప్రీతమ్ జోన ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

గండూరి ప్రీతమ్ జోన ఫౌండేషన్ ద్వారా సూర్యాపేట పట్టణంలోని జూనియర్ కాలేజ్ నందు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్న వందమంది నిరుపేద విద్యార్థులకు ఏకరూప దుస్తులను, ఎగ్జామ్ ప్యాడ్ లను ఫౌండేషన్ వ్యవస్థాపకులు గండూరి ప్రకాష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి , సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జూనియర్ కాలేజ్ లోని పేద విద్యార్థులకు యూనిఫామ్ లను, ఎగ్జామ్ ప్యాడ్ లను బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ అందజేయడం పట్ల అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ కాలేజీలో విద్యార్థులే మానసికంగా ధైర్యంగా ఉంటారని ప్రైవేటు కాలేజీలో ర్యాంకులు తప్ప వారికి సామాజిక చైతన్యం ఉండదని ఆయన అన్నారు. ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్ యాదయ్య మాట్లాడుతూ తాము కోరిన వెంటనే తమ కాలేజ్ లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు గండూరి ప్రీతమ్ జోన ఫౌండేషన్ ద్వారా గండూరి ప్రకాష్ తన స్వంత ఖర్చుతో యూనిఫామ్ క్లాత్ కొని, కుట్టించి ఇవ్వడం పట్ల ధన్యవాదములు తెలిపారు. కరోనా సమయంలో గండూరి ప్రకాష్ అనేక







సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. సూర్యాపేట లో ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కాని ప్రహరీ గోడ లేకపోవడం వలన సెంటర్ రావడంలేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ జూనియర్ కాలేజీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ కౌన్సిలర్ తహేర్ పాషా, బత్తుల జానీ, వల్దాస్ జానీ, చక్రహరి నాగరాజు, మోత్కూరి సందీప్, రాచకొండ కృష్ణ, రామ్మూర్తి గౌడ్, డి ఐ ఈ ఓ బాను నాయక్, అధ్యాపకులు వాసు, ప్రసాద్, బషీరున్నిషా, సైదులు, గురువయ్య,నవీన్, చీకూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

## ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం : సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ

## డిసెంబర్ 26న సీపీఐ 100 సంవత్సరాల వేడుక బహిరంగ సభను విజయవంతం చేయాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

అనేక హామీలతో కేంద్రంలో మూడోసారి ముచ్చటగా అదికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం, ప్రదాని మోదీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నాడని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు. నవంబర్ నెల 26న ఖమ్మంలో జరిగే సీపీఐ 100సంవత్సరాల ఆవిర్భావ వేడుక బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం పట్టణంలో నిర్వహించిన ప్రచారజాతలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు యువతకు 2కోట్ల ఉద్యోగాలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 77 సంవత్సరాల పెట్టుబడిదారి ఆర్థిక విధానాల వల్ల 83శాతం 5వ తరగతి మాత్రమే చదవుకున్నారని వారికి స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య పరిస్కారం కావాలంటే గ్రామాల్లో నూతన పరిశ్రమలు స్థాపించాలని ఆ పరిశ్రమల్లో అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. సోలార్ విద్యుత్ ద్వారా గౌడౌన్స్ ఏర్పాటు చేసి మిర్చి, పత్తి పంటలను ఎక్కువ రోజులు కాపాడుకునే అవకాశం కల్పించాలన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29చట్టాలను తుంగలో తోక్కి నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి అమలు చేయడాన్ని కార్మికులంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కార్మికలోకం పెద్ద ఎత్తున కోడ్లపై ఉద్యమిస్తున్నా 8గంటల పని విదానం కాకుండా 10, 12 గంటల పని విధానం తీసుకురావడం, సమ్మె హక్కు లేకుండా చేశాడన్నారు. మోదీ అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సీపీఐ 100 సంవత్సరాల వేడుక బహిరంగ సభకు కార్మికులు, కర్షకులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రి, రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధూళిపాల ధనంజయ నాయుడు, కొప్పో




సూర్యానారాయణ, ఉస్తేల సృజన, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, ఖమ్మంపాటి రాము, చిలక రాజు శ్రీను, మహిళా నాయకురాలు అనంతుల మల్లేశ్వరి, దేవర మల్లేశ్వరి, ఉప్పునూతల కోటమ్మ, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, దీకొండ శ్రీనివాస్, రేగటి లింగయ్య, పెంద్ర కృష్ణ, ఏడెల్లి శ్రీకాంత్, బూర సైదులు, కప్పల రాము వాడపల్లి వెంకన్నలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చీరలు పంపిణీ చేస్తూన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**మునగాల, ప్రతినిధి**

**నీలగిరివార్త: నవంబర్ 24**

మునగాల:మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేనికృషి చేస్తుందని కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీకార్యాలయం నందు ఇందిరమ్మచీరలు పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి పలువురు మహిళలకు చీరలు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీ, పొదుపు సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళా పొదుపు సంఘాల వారికి సబ్సిడీపై క్యాంటీన్ల నిర్వహణ, ఐకెపి కేంద్రాల నిర్వహణ, ఇలా ప్రతి పథకాన్ని సబ్సిడీ రాయితీతో మహిళలకు అందిస్తూ వారిని కోటీశ్వరులుగా తయారు చేసేందుకు కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు, ఈకార్యక్ర మంలో ఆర్డిఓ సూర్య నారాయణ,మండలప్రత్యేకఅధికారిశిరీష ఎమ్మార్వో సరిత,ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీఎం కర్ణాకర్,ఏపీఎం కరుణాకర్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య,ఉప్పుల రజిత జానకి రెడ్డి,ఎలక నరేందర్ రెడ్డి,గంధం సైదులు, చింతకాయల ఉపేందర్ గన్న నరసింహారావు, అమరబోయిన మట్టయ్య, పనస విజయ్, కాసర్ల బోస్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుకొమ్ము ఈధరావు, తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**నీలగిరి వార్త/నల్గొండ బ్యూరో/నవంబర్ 24**

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వం ఆడపడుచులకు అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరలను మిర్యాలగూడ నియోజకవర్గంలోని గోగువారిగూడెంలో గ్రామపం చాయతీ ఆవరణలో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, సమభావన సంఘాలు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతే ప్రజా పాలన ప్రభుత్వ ధ్యేయం

## జరుపుల లక్ష్మి-తిరుపతి

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజా పాలనలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశానుసారం ప్రతాప్ నగర్ గ్రామ పంచాయతీలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి ఇందిరమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శిరీష , సంఘబంధం అధ్యక్షురాలు అలివేలు మరియు , వి బి కే సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మహిళామణులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# పిఎన్ఎమ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

## కరపత్రాల ఆవిష్కరణలో డబ్బికార్

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ నవంబర్ 24**

ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు సోమవారం స్థానిక పిఎన్ఎం కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 6 7 తేదీలలో మాడుగుల పల్లిలో ప్రజానాట్యమండలి జిల్లా ఎనిమిదవ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజానాట్యమండలి ఎంతో కృషి చేస్తుందన్నారు. గ్రామీణ జానపద కళలను తట్టి లేపేందుకు కళాకారులలోని చైతన్యాన్ని పెంపొందించచేస్తున్న పిఎన్ఎమ్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.. ఈ మహాసభలకు కళాకారులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా నాయకులు పుట్టల సైదులు, పల్ల ప్రసాదు, కుమ్మరి సైదులు బసవరాజు వెంకన్న జడ వెంకటయ్య మంద మోసు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 24:**

మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దండు యాదగిరి రెడ్డి అన్నారు. గట్టుప్పల్ మండలంలోని శేరిగూడెం గ్రామంలో సోమవారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో మహిళలకు ఇచ్చిన చీరలు ఎవరు ధరించలేదని, ఇప్పుడు ఇస్తున్న చీరలు ఎంతో నాణ్యతతో బాగున్నాయని ప్రతి మహిళ ఈ చీరలను ఇష్టపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల బతుకులు మారేది ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వనజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోర్నాల అంజయ్య, మండల పార్టీ నాయకులు గోడ్డేటి బ్రదర్స్ గోడ్డేటి శ్రీనివాస్, గోడ్డేటి సురేష్, పంకెర్ల నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు మద్ది రమేష్, పంకర్ల వెంకటేష్, లింగయ్య, మహిళా సంఘం వివో ఏ నాగమణి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అసంపూర్తిగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ కునిధులు మంజూరు చేయించిన - ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 24::**

గట్టుప్పల్ మండల కేంద్రంలో వడ్డెర కుల సంఘానికి చెందిన కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో అసంపూర్తిగా నిలిచిపోయింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి 5 లక్షల మంజూరు చేయించారు. వడ్డెర సంఘం నాయకులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు దండు యాదగిరి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నామని జగన్నాధం, పట్టణ శాఖ అధ్యక్షులు సామల యాదయ్య, పట్టణ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ భీమ గాని మల్లేశం, దోర్నాల అంజయ్య, బాల్ రెడ్డి, అబ్బాస్ శంకరయ్య తదితరులు ఉన్నారు.



# విజయవాడలో పెద్దపాకకు ఘనసన్మానం

## సత్కరించి అభినందించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

**నేలకొండపల్లి, నీలగిరి వార్త నవంబర్ 24:**

మండల పరిధిలోని భైరవుని పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ గాయకుడు, కళాకారుడు పెద్దపాక విజయ్ కుమార్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా ఘనంగా సత్కరించారు. ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సహకారంతో మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ సారథ్యంలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను శని, ఆదివారాలలో విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనంలో పెద్దపాక విజయ్ కుమార్ కవిత చదివి పాట పాడి సభికులను అలరించారు. అనంతరం జరిగిన సన్మానోత్సవంలో లక్ష్మీ షా పెద్ద పాకను శాలువా కప్పి మేమెంటోతో ఘనంగా సత్కరించి అభినందించారు. మల్లెతీగ సాహితీ సేవా సంస్థ నిర్వాహకులు ఎలిమిశ్రీ, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు, మున్నూరు గిన్నిస్ బుక్ అవార్డు గ్రహీత మాస్ట్రో గజల్ శ్రీనివాస్, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కళా రత్న డాక్టర్ బిక్కి కృష్ణ, కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూర్ణ చందు, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ, నెల్లూరు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి పాతూరి అరుణ, విశ్వ సాహితీ వేదిక అధ్యక్షులు కొల్లి రమావతి, ఆర్డీవో పలువురు సాహితీ ప్రముఖులు పెద్దపాకను ప్రశంసించి అభినందించారు.




# గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

## ఘనంగా కోనాపురం గ్రామంలో శ్రీకంఠమహేశ్వర స్వామికి జలాభిషేకం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సోమవారం గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డప్పు చప్పులతో గౌడన్నలు గ్రామంలోని వివిధ గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరి పొలిమేరలో మామిడి తోరణాలు కట్టారు.ప్రతి ఇంటి నుండి జల బిందెలతో ఊరేగింపుగా గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సమీపంలోని కంఠమేశ్వర స్వామి ఆలయానికి తరలివచ్చి కంఠమహేశ్వర ఆలయం వద్ద జలాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గీత కార్మికులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లా మాజీ డిసిసి అధ్యక్షురాలికి ఘనంగా వీడ్కోలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లో రాంకీలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కి వీడ్కోలు కార్యక్రమంలో సన్మానించిన ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కార్పొరేటర్ గుండేటి నరేందర్ కురవి పరమేష్ ,గోరంట్ల రాజు, కరాటే ప్రభాకర్, జన్ను రవి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్, ధూపం సంపత్ ,బండ్ల సురేందర్, లింగమూర్తి తోపాటు కాంగ్రెస్ నాయకులు స్వర్ణను సన్మానించారు. ఎర్రబెల్లి స్వర్ణ అందరికీ కృతజ్ఞతలు తెలియజేసినారు.



# పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన

## హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామిరెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ భవాని నగర్ లో పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి నివాసంలో హనుమకొండ డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన కూడా చైర్మన్ ఇనుగాల మర్యా ద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# మా భూమి చూపించండి సారూ...!

## పట్టా లో భూమి... క్షేత్ర స్థాయి లో మాయంతహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు దంపతులు ఆందోళన కార్యాలయంలో ప్రధాన ద్వారం వద్ద నేల పై పడుకుని నిరసన

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో పట్టాదారు రికార్డులో ఉన్న తమ భూమి ఎక్కడుందో చూపించాలని రైతు దంపతులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యాలయం ప్రధాన ద్వారం కు అడ్డుగా పడుకుని విన్నూత నిరసన తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి.ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం గ్రామానికి చెందిన కొలిపాక రామదాసు.భారతమ్మ దంపతులకు సర్వే నెంబర్ 229 లో 2 ఎకరాల 36 కుంటల భూమి ఉంది. ఇందుకు సంబంధించిన రికార్డులు ఉన్నాయి.కానీ క్షేత్ర స్థాయిలో భూమి దాదాపు 36 కుంటల భూమి తక్కువగా ఉందని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు.తమ కు చెందిన 2.26 ఎకరాలకు హద్దులు నిర్వహించాలని బాధితులు మండల జిల్లా అధికారులను పలుమార్లు కలిసి గోడు వినిపించారు. అధికారులు స్పందించుకోవడంతో చివరకు హైకోర్టులు కూడా ఆశ్రయించారు. సర్వే చేసి క్షేత్రస్థాయిలో భూమిని చూపించాలని న్యాయస్థానం అధికారులను ఆదేశించింది.ఈ మేరకు గతంలో జిల్లా సర్వేలు, అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించారు. బాధితులు తమకు వెంటనే న్యాయం చేయాలని సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ప్రధాన ద్వారంకు అడ్డుగా పడుకొని వినూత్న నిరసన



వ్యక్తం చేశారు. తమకు మా భూమి ని అప్పగించే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యాలయం అధికారులు వచ్చి తాసిల్దార్ రాగానే సమస్యను వివరించండి అని నచ్చ చెప్పడంతో ఆందోళన విరమించారు. తాసిల్దార్ వి వెంకటేశ్వర్లను వివరణ కోరగా భూమికి సంబంధించిన 30 కుంటల భూమి గువ్వల గూడెం - ముజ్జిగూడెం రహదారి నిర్మాణంలో కలిసిందని సర్వేర్లు నివేదికను అందించారని తెలిపారు.

# టి.జి.పి.ఏ.నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరకాల విజయకుమారి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 24:**

తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టీజీపీఏ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం హైదరాబాద్ లో జరిగింది. టి.జి.పి.ఏ. వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరి యాదయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వారికి అందించాల్సిన వసతులు,సౌకర్యాల కొరకు టి.జి.పి.ఏ.కృషి చేస్తుందన్నారు. గురుకులాలలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రుల పక్షాన టి. జి.పి.ఏ.శక్తివంచన లేకుండా పనిచేస్తుందన్నారు. కార్యవర్గ సమావేశ అనంతరం అసోసియేషన్ రాష్ట్ర నూతన కమిటీనీ నియమించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరకాల విజయ కుమారిని నియమిస్తూ నియామాక ఉత్తర్వులు అందించారు. నూతనంగా టి.జి. పి.ఏ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వరకాల విజయకుమారి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఒక మహిళనైన నాకు జనరల్ కమిటీలో అవకాశం కల్పించినందుకు ఫౌండర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా టి.జి.పి.ఏ.ను బలోపేతం చేస్తూ గురుకుల పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుడిసె పవన్ కుమార్,ఉపాధ్యక్షులు కోట లోకేష్ మరియు రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు,జిల్లా కమిటీల నాయకులు, మండల, అసెంబ్లీ నాయకులు పాల్గొన్నారు.







# రోటరీ క్లబ్ సేవలు అద్వితీయం అనిర్వచనీయం

## రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షులు మడూరి గణేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షులు మదూరి గణేష్ ఆధ్వర్యంలో రత్న హెూటల్ నందు రోటరీ క్లబ్ కుటుంబ సభ్యుల మధ్య కొత్తగా సభ్యులైన అవినాష్ క్యాన్సర్ స్పెషలిస్ట్, సుజీత్ ములుగు, వ్యాపా రస్తులు శ్రవణ్ కుమార్ ,పొట్టి రాజేష్ ,వారికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ శరత్ బాబు మాదూరి గణేష్ ల ప్రమాణస్వీకారం తో పాటు రోటరీ పిన్ అందిస్తూ ఫ్రెండ్షిప్ ఫెలోషిప్ అండ్ సర్వీస్ అనే ' నినాదంతో 120 సంవత్సరాల క్రితం ప్రారంభమైన రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శవంతంగా నిలబడింది ప్రపంచం మొత్తం 1.4 14 లక్షల మంది మిలియన్ మెంబర్షిప్ తో ప్రజలకు సేవా కార్యక్రమాలు వ్యాధుల నివారణలో భాగంగా ప్రపంచానికి పోలియో ని ఎరాడికేట్ చేయడంలో రోటరీ క్లబ్ కీలక పాత్ర పోషించింది. ప్రపంచాన్నించి పోలియో మహమ్మారి దూరమవడంలో రోటరీ యొక్క కృషి మర్చిపోలేనిద ది పొల్లి ఇరాడికేషన్ కోసం ప్రపంచవ్యాప్తంగా 2011 వరకే దాదాపుగా ఒక బిలియన్ డాలర్ల రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ ఖర్చు చేయడం జరిగింది.1988లో 225 దేశాలలో ఉన్న పోలియో ఇప్పుడు కేవలం రెండు దేశాలకే పరిమితం లో రోటరీ పాత్ర తన వివిధ రంగాలలో రోటరీ క్లబ్ సభ్యులు ప్రపంచ వ్యాప్తంగా చేస్తున్న సేవలు నిజంగా ఎంతో అభినందనీయం. కోవిడ్ నియంతనలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలలో రోటరీ క్లబ్ సేవలు అందించింది .భారతదేశంలో కూడా దాదాపు గా 350 కోట్ల రూపాయల వరకు కో విడ్ నివారణలో భాగంగా సహాయం చేయడం జరిగింది. దేశంలో వివిధ ప్రాంతాలలో ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు ఎన్నో పేద ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఇచ్చి వారి ప్రాణాలను నిలపడంలో రోటరీ క్లబ్ ఎంతో సేవ చేసింది. మన వరంగల్ పట్టణంలో కూడా మన ఈ క్లబ్ రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ రొటీరియన్లు ఎంతో ముందుకు వచ్చి 25 ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు డాక్టర్ శరత్ బాబు ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచింది వారి ప్రాణాలు కాపాడడంలో కృషి చేసింది. ఇదే కాకుండా ఎన్నో గ్లోబల్ గ్రాండ్స్ ద్వారా పేద ప్రజలకు విద్యా వైద్యం శానిటేషన్ ఇలాంటి ప్రథమ హక్కులను అందించడంలో రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుంది. వరంగల్ సెంట్రల్ వారు విజన్ సెంటర్స్ మొదలు పెట్టి భూపాలపల్లి జనగాం జిల్లాలో ఉచిత కంటి నిర్ధారణలు అనుకూలమైన చికిత్సలు చేస్తున్నారు పేద ప్రజల కోసం స్వచ్ఛమైన నీరు కోసం వాటర్ ప్లాంట్స్ నిరుపేదలైన ప్రజలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్లు ప్రభుత్వ స్కూళ్లలో చదువుకుంటున్న ఆడపిల్లలకి సైకిల్స్ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం కోసం ప్రోటీన్ పౌడర్స్ రాబోవు రోజుల్లో ఎంజీఎం హాస్పిటల్ నందు నెలలు నిండని ఆంగా వైకల్యంతో పుట్టిన పిల్లలకు నూతన ఎక్యుమెంట్ రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ ద్వారా ఉచితంగా అందిస్తూ అమెరిక నుండి డాక్టర్స్ వచ్చి ఇక్కడ ఉన్నవారికి ఒక నెల రోజుల పాటు ట్రైనింగ్ ఇచ్చి పిల్లలు చనిపోకుండా ఉండేవిధంగా శిక్షణ ఇవ్వబడుతుంది అలాగే ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించుచున్నాము ఈ కార్యక్రమంలో నూతనంగా వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్లు గా మా క్లబ్ సభ్యులు ప్రముఖ న్యాయవాది చకిలం ఉపేందర్ ,తోట జగన్నాథం ,పొన్న హరినాథ్, వద్నాల సదానందం ఎన్నుకోబడిన వారిని ఈ కార్యక్రమంలో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కోరే చంద్రమౌళి ,బేతి అశోక్ బాబు , జూలూరి కృష్ణమూర్తి తోట సంపత్ ,బండారి కుమారస్వామి ,రాజేందర్ కిరణ్, పోరండ్ల రత్నాకర్, ప్రసాద్, రవీందర్, వినయ్ , దేవమహేందర్ ,చిన్నాల సత్యనారాయణ, బేతిశంకరయ్య, వేణు, తోట శివకుమార్, రోటరీ మిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ బీసీ నాయకుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను ఉద్దేశపూర్వకంగానే మోసం చేశారని, చేస్తూనే ఉన్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు. బీసీలకిచ్చిన హామీలను నెరవేర్చే విషయంలో రేవంత్ రెడ్డి నటిస్తున్నారని, న్యాయం చేసే ఆలోచన ఆయనకు ఏ మాత్రం లేదన్నారు.కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసే విషయంలో చేసిన, చేస్తున్న మోసం,దగాను ఎండగడుతూ తెలంగాణ భవన్ లో సోమవారం బీసీ నాయకులు సమావేశమయ్యారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు,మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,తలసాని శ్రీనివాస్ యాదవ్,గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ గౌడ్,జోగు రామన్న, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,మండలి మాజీ ఛైర్మన్ స్వామి గౌడ్, ఎమ్మెల్సీలు డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, రేవంత్ రెడ్డి పులి మీద స్వారీ చేస్తూ,ఒకే సారి కిందకు దిగే పరిస్థితి లేక చావుకు దగ్గరగా ఉన్న రోగి గురించి బంధువులను డాక్టర్ నమ్మించినట్లుగా నటిస్తున్నారన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్స్ దక్కాలంటే అది బీఆర్ఎస్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుతోనే సాధ్యమవుతుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.కేసీఆర్ పాలనలో బీసీలకు సముచిత గౌరవం దక్కిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని విధాలా అన్యాయానికి గురవుతున్నామని వివరించారు.రేవంత్ మంత్రివర్గంలో మున్నూరు కాపు, యాదవ, లంబాడలకు స్థానం దక్కకపోవడం విచారకరమన్నారు.బీఆర్ఎస్ పలుమార్లు డిమాండ్ చేయడం వల్ల ముదిరాజ్ ముస్లింలను



కేబినెట్ లోకి తీసుకోవడం జరిగిందని ఎంపీ రవిచంద్ర తెలిపారు.సర్పంచ్, ఎంపీటీసీ,జేడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలను గెల్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని,గ్రామాలలో రాజకీయంగా పట్టు సాధించేందుకు ఇవి దోహద పడ్తాయన్నారు.ఇందుకోసం మొదట భారీ బహిరంగసభను ఏర్పాటు చేసి బీసీల ఐక్యత,సంఘటిత శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని ఎంపీ రవిచంద్ర సూచించారు. అదే క్రమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహెూద్యమం మాదిరిగా బీసీల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేద్దామన్నారు.బీసీల ఉద్యమానికి తలొగ్గి రిజర్వేషన్లకు చట్టబద్ధత లభించకుంటే, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయ్యాక కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి పెంచి సాధించుకుందామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 24:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. రఘునాథపాలెం మండలానికి చెందిన వెంకటేశ్వర్లు తమకు 2009 లో సర్వే నెంబర్ 218 లో 75 చదరపు గజాల ప్లాట్ కేటాయించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో తనకు కేటాయించిన జాగాను చూపించడం లేదని, తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి, గుదిమల్ల గ్రామ ప్రజలు ఇటీవల ఏదులాపురం మున్సిపాలిటీలో తమ గ్రామాలను విలీనం చేశారని, తమ గ్రామాలలో అత్యధికంగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉంటారని, ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలపై దుష్పరిణామాలు ఎదురవుతున్నాయని, దానిని రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం రెవెన్యూ గ్రామానికి చెందిన బాలయ్య గ్రామంలో కేజీబీవీ ఎదురుగా గ్రామకంఠ భూమి అన్యాక్రాంతమవుతుందని దానిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ ఎర్రుపాలెంకు రాస్తూ తగుచ



ర్యలు తీసుకోవాలని అన్నారు. తల్లాడ మండలం తెలగవరం గ్రామానికి చెందిన బోక్యా తులివ్వ తనకు గ్రామంలో ఉన్న 23 గుంటల భూమి డంపింగ్ యార్డ్ క్రింద పోయిన దానికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు సబ్ డివిజన్ కలెక్టర్ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# క్లైమేట్ ప్రాజెక్ట్ ప్రిపరేషన్ ఫెసిలిటీ వర్క్ షాప్ లో పాల్గొన్న కమిషనర్

**గ్లోబల్ మీథేన్ హబ్, ఇక్లి, డబ్ల్యూ ఆర్ ఐ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలో నిర్వహణ.**

**నగరం లో ఏర్పాటు చేయనున్న బయో మిథనైజేషన్ ప్లాంట్ పై ప్రజెంటేషన్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

క్లైమేట్ ప్రాజెక్ట్ ప్రిపరేషన్ ఫెసిలిటీ వర్క్ షాప్ లో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు.గ్లోబల్ మీథేన్ హబ్, లోకల్ గవర్నమెంట్ ఫర్ సస్టైనబిలిటీ (ఇక్లి), డబ్ల్యూ ఆర్ ఐ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలోని ది థియేటర్ ఇండియా హ్యాబిటెడ్ సెంటర్ లో సోమవారం నిర్వహించిన జాతీయ ఆవిష్కరణ వర్క్ షాప్ లో భాగంగా ఏర్పాటు చేసిన " క్లైమేట్ ప్రాజెక్ట్ ప్రిపరేషన్ ఫెసిలిటీ" (సిపిపిఎఫ్ ) వర్క్.షాప్ కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని నిర్వహించిన ప్రాజెక్ట్ ప్రజెంటేషన్ లో నగరం లో బయో మిథనైజేషన్ ప్లాంట్ తీరు ను కమిషనర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(హడ్కో) వారితో మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ (ఏం ఓ యు) కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు. ఇంతే కాకుండా కొన్ని ప్రైవేట్ పార్టనర్ షిప్ లు రావడం జరిగిందని అన్నారు. సిపిపిఎఫ్ వారు నగరంలో 100 టి పి డి సామర్థ్యం తో బయో మిథనైజేషన్ ఏర్పాటు చేయడానికి డి పి ఆర్ తయారీ తో పాటు ప్రైవేట్ పార్టనర్ షిప్ లో ఏజెన్సీ లను గుర్తించడానికి సహకారం అందిస్తున్నారని తెలిపారు. నగరం లో బయో మిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటు గురించి ఆహ్వానించిన నేపథ్యం లో బయో మిథనైజేషన్ ప్రక్రియ గురించి తెలియజేస్తూ నగరం లో వేస్ట్ ప్రాసెస్ నిర్వహణ తీరు ను కమిషనర్ వివరించారు. నగరానికి బయో మిథనైజేషన్ ప్లాంట్ వస్తే ఏవిధమైన ఉపయోగాలు ఉంటాయో ఈ సందర్భం




గా కమిషనర్ తెలియజేశారు.అనంతరం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం లో వాతావరణ ఆధారిత పట్టణ మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు సాగడం, వాతావరణ–కేంద్రీకృత పట్టణ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను నిర్మించడం, ఆర్థిక సహాయం చేయడంలో ఎదురయ్యే సవాళ్లు,బ్యాంకింగ్ చేయగల ప్రాజెక్ట్ నిర్మాణాలు, మిశ్రమ ఫైనాన్సింగ్ నమూనాలను అన్వేషించడం జరిగిందన్నారు. ,ల్ఇప్పటికే ఉన్న ప్రాజెక్టు తయారీ సౌకర్యాలు,పట్టణ మౌలిక సదుపాయాల ఆర్థిక కార్యక్రమాల నుండి నేర్చుకోవడం తో పాటు ప్రాజెక్ట్ తయారీ సౌకర్యం యొక్క కార్యాచరణ, విస్తరణ గురించి చర్చించారు.ఈ కార్యక్రమం లో కేంద్ర పట్టణాభివృద్ధి గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ ఇషా కాళీయా,సిటీ ఎంగేజ్మెంట్ లీడ్ అనితా భట్నాఘర్ , హడ్కో సిఎండి సంజయ్ కులశ్రేష్ఠ, ఎన్ ఐ యు ఏ డైరెక్టర్ డా.డెబోలినా కుందూ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్లో పోలీస్ జాగృతి కార్యక్రమం

**గంజాయిడ్రగ్స్ కు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించిన "ఇంతేజార్గంజ్ ఎస్సై సందీప్"**

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.**

వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, సోమవారం నాడు జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నరేంద్రనగర్, కాశీబుగ్గ ప్రభుత్వ హై స్కూలులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు బానిసలవకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ అమ్మినా, సేవించినా తప్పకుండా 8712584473 నంబర్కు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా మోసపోయిన వెంటనే సైబర్ హెల్ప్లైన్ 1930 కు కాల్ చేయాలని చెప్పారు. చదువుపై శ్రద్ధ పెట్టాలని, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100 సేవలు, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి సామాజిక సమస్యలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు తల్లిదండ్రుల మాట వినడం ఎంతో ముఖ్యం అని పేర్కొన్నారు. ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని, ఏ ప్రమాదంలోనైనా వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. పోలీస్ జాగృతి కళా బృందం సభ్యులు పలు సామాజిక అంశాలపై ఆలపించిన పాటలు విద్యార్థులను చైతన్య




వంతులను చేశాయి. ఈ కార్యక్రమంలో ఇంతేజార్ గంజ్ ఎస్సై రోహిత్, ఇంచార్జ్ హెడ్ మాస్టర్ సరోజిని, అధ్యాపక బృందం, హెడ్ కానిస్టేబుల్స్, బ్లూ కోట్ కానిస్టేబుల్స్, కళా బృందం సభ్యులు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, హోమ్ గార్డ్స్ శ్రీనివాస్, నారాయణ, చిరంజీవి, అలాగే హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 40వ డివిజన్ ముంపు ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ





**కార్పొరేషన్ ఎదుట డివిజన్ వాసుల ధర్నా**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

40వ డివిజన్ పరిధిలోని ఉప్పరోని కుంట వద్ద గల బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో 15 రోజుల్లోపు పనులు ప్రారంభించాలని అధికారులు పనులు ప్రారంభించక పోతే మహానగర పాలక సంస్థను ముట్టడిస్తామని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి హెచ్చరించినారు సోమవారం రోజున గ్రీవెన్స్ కార్యక్రమంలో మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ముందు కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో ప్రజా ధర్నా చేపట్టినారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ మహానగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా గత మూడు సంవత్సరాల నుండి ఉర్సు ఉప్పరోని కుంట స్మశాన వాటిక మురుగునీటితో మునిగి ఉండి దహన సంస్కారాలు చేయలేని పరిస్థితి నెలకొన్నదని ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు దుర్వాసనతో అనారోగ్య పాలవుతున్నారన్నారు విపరీతంగా వర్షంలు కు రవడం వలన పూర్తిస్థాయిలో బాక్స్ డ్రైన్ నిర్మాణం జరగనందున వరద నీరు అంతయు ఉర్సు ఉప్పరోని కుంట హిందూ స్మశాన వాటిక తాళ్ల పద్మావతి కాలేజీ డీకే నగర్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కురుమ స్మశానవాటిక కొత్త కుమ్మరి వాడ ఉప్పరోనికుంట కాలనీలు మునిగి పోవుతున్నాయన్నారు మేయర్ కమిషనర్లు జోక్యం చేసుకొని సరైన రీతిలో మార్కింగ్ ఇప్పించి పనులు ప్రారంభం కావడానికి చొరవ తీసుకోవాలన్నారు ధర్నాలో పాల్గొన్న ప్రజలు బాక్స్ డ్రైన్ నిర్మాణం పూర్తిస్థాయిలో నిర్మించాలని టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలని కమిషనర్ బయటికి రావాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసినారు వెంటనే పోలీసు జోక్యంతో కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఇన్చార్జి సిపి రవీందర్ రాడేకర్ ఈ ఈ సంతోష్ కుమార్ లు దీక్ష విరమించమని కోరి వినతిపత్రం తీసుకొని మూడు రోజులలో స్థలాన్ని పరిశీలించి మార్కింగ్ ఇస్తామని తెలిపినారు అంతలోనే మేయర్ గుండు సుధారాణి తన చాంబర్లోకి రాగానే ఆందోళన కారులు కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వగా వెంటనే స్పందించి టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ అధికారులను పిలిపించుకొని అక్కడి పరిస్థితులను తెలుసుకొని అధికారులు వెంటనే వెళ్లి స్మశాన వాటికలోకి మురుగునీరు వెళ్లకుండా మార్కింగ్ ఇవ్వాలని వారికి సూచించారు ఈ సమస్య ఎన్నో ఏళ్ల నుండి వచ్చుచున్నదని త్వరలోనే పరిష్కారం మార్గం లభిస్తుందని మేయర్ గుండు సుధారాణి తెలిపినారు ఇట్టి ధర్నా కార్యక్రమంలో స్థానిక నాయకులు మాచర్ల దీన్ దయాల్, ఆవునూర్ కుమార్ స్వామి, బైరి నాగరాజు, పూజారి విజయ్, ఆవునూరి రామ్మూర్తి ,చింతకింది రాజు, ఆవునూరి నాగరాజు, వనం కుమార్, కూరపాటి రాజన్ బాబు, పాపయ్య ,కె డల ప్రసాద్, మరుపల్ల గౌతమ్, ఎలుగల మానస ,నాంపల్లి అంజలి, కాసర్లపల్లి సరస్వతి, తోపాటు డివిజన్ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి లను కలిసిన

**నూతన డిసిసి అధ్యక్షులు వరంగల్ మహమ్మద్ అయుబ్, హనుమకొండ ఇనుగాల వెంకటరామిరెడ్డి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ని, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని నూతనంగా ఎన్నికైన హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి నూతన డిసిసి అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. హన్మకొండ, వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పార్టీ పటిష్టానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.





# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

**గుడెప్పాడ్ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు. శంకుస్థాపన చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి .**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సోమవారం ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి గ్రామానికి నాణ్యతమైన సిసి రోడ్, సైడ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలకు నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.



# పదవీ విరమణ పొందిన హొంగార్డును సత్కరించిన అధికారులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ హొంగార్డ్స్ విభాగంలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి నేడు పదవీ విరమణ చేస్తున్న హొంగార్డ్ ఐలయ్యను ఆర్మ్డ్ రిజర్వుడు అడిషనల్ డీసీపీ సురేష్ కుమార్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపి నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ తో పాటు పదవి విరమణ చేసిన హొంగార్డ్ బంధుమిత్రులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## సెంట్రల్ జోన్ నూతన డీసీపీగా గా బాధ్యతలు చేపట్టిన దారా కవిత



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ నూతన డీసీపీగా దార కవిత కవిత సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ పరిధిలోని అధికారులు సిబ్బంది నూతన డీసీపీగా మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. డీసీపీ కవిత హైదరాబాద్ సైబర్ విభాగం పని చేస్తూ బదిలీపై సెంట్రల్ జోన్ డీసీపీగా నియమించబడ్డారు.

## వరంగల్ కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో విజిలెన్స్ తనిఖీలు



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాళోజి నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయ విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాలోజీ హెల్త్ యూనివర్సిటీలో తనిఖీలు నిర్వహించారు అక్టోబర్ 7 నుండి నవంబర్ 1 వరకు మెడికల్ పీజీ , ప్రాక్టికల్ పరీక్షలు.2123 మంది విద్యార్థులు పీజీ పరీక్ష రాశారు.1918 మంది విద్యార్థులు పీజీ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.205 మంది విద్యార్థులు పీజీ పరీక్షలో ఫెయిల్ అయ్యారు.155 మంది విద్యార్థులు రీకౌంటింగ్ పెట్టుకున్నారు.నవంబర్ 4న పీజీ పరీక్షల ఫలితాలు విడుదల నలుగురు పీజీ విద్యార్థుల రీవాల్యుయేషన్ పై కాలోజీ నారాయణ హెల్త్ యూనివర్సిటీలో అవకతవకల ఆరోపణలు వచ్చాయని విజిలెన్స్ అధికారి వివరాలు తెలిపారు.

## ఏకవీర ఎల్లమ్మ ఆలయ పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు

**వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**

**ఏకవీర ఎల్లమ్మ దేవాలయంను క్షేత్ర స్థాయిలో సందర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఆర్కియాలజీ డైరెక్టర్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఏకవీర ఎల్లమ్మ ఆలయ పునరుద్ధరణకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం తో పాటు ఇందుకు అవసరమైన నిధుల మం జూరు కొరకు కృషి చేస్తామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి లు తెలిపారు.గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15 వ డివిజన్ పరిధి మొగిలిచర్ల లో ప్రసిద్ధి చెందిన ఏకవీర ఎల్లమ్మ దేవాలయంను ఎంపీ కడియం కావ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులు అర్జున్ రావు, లతో కలిసి క్షేత్ర స్థాయి లోఆలయ నిర్మాణ వైశిష్ట్యం, పురాతన శైలి, శిల్పకళ వంటి అంశాలను పరిశీలించిన ఆలయ పునరుద్ధరణకు అవసరమైన చర్యలను తీసుకుంటామని అన్నారు.ఈ సందర్భం గా ఏంపి,ఎమ్మెల్యే లు మాట్లాడుతూ ఆల య అభివృద్ధికి అవసరమైన నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి మంజూరు చేయిస్తామన్నారు. రానున్న 100 సంవ త్సరాల దృష్టిలో ఉంచుకొని అందుకు అవసరమైన మాస్టర్ ప్లాన్ ను రూపొం దించుకొని ఆలయానికి అనుబంధంగా పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని అదనంగా తీసుకొని అందులో గార్డెనింగ్ ల్యాండ్ స్కేపింగ్ చేయాలని అన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గతం లో సుమారు 30 విగ్రహాలను ఆలయ ఆవరణ లో ఏర్పాటు చేయడం జరిగిందని, వాటికి పీఠాలు ఏర్పాటు చేసి అమర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులు అర్జున్ రావు మాట్లాడుతూఆలయ ప్రాచీనతను కాపాడేలా చర్యలు చేపడతామని తెలిపారు. పేర్కొన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో ఎంపీ ఎమ్మెల్యే కలెక్టర్ అక్కడ ఉన్న రాతిని తొలి చి నిర్మించిన గుహలతో పాటు ఇటీవల గ్రామం నుండి సేకరించిన శిల్పాలు శాస నాలు ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని కలియ తిరిగి పరిశీలించారు.ఈ కార్యక్రమం లో కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, ఆర్కియాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, డి ఆర్ ఓ విజయలక్ష్మి జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ , టూర్స్ అరవింద్ ఆర్యా తదితరులు పాల్గొన్నారు.



## మొబైల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న వార్డు ప్రజలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వోడాఫోన్ టవర్ నిర్మించవద్దని ఇంద్రనగర్ కాలనీ 24 వ వార్డు ప్రజలు అడ్డుకున్నారు. ఈ సంఘటన కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డు ఇంద్రనగర్ కాలనీ ఏకే గార్డెన్ ముందు వోడాఫోన్ టవర్ నిర్మిస్తున్నారని , వోడాఫోన్ టవర్ నిర్మించవద్దని వార్డు ప్రజలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ వోడాఫోన్ టవర్ నిర్మించవద్దని, వోడాఫోన్ టవర్ నిర్మించే దగ్గర చుట్టుపట్లు పక్కల 100 ఇల్లు ఉన్నాయని వోడాఫోన్ టవర్ నిర్మిస్తే మాకు చిన్న చిన్న పిల్లలు ఉన్నారని, రేడియేషన్ ద్వారా చిన్నపిల్లలు ఆరోగ్యాలు ప్రమాదాలకు గురి అవుతారని, ఇండ్ల మధ్యలో టవర్ నిర్మించవద్దని ఇలాంటి టవర్ నిర్మించకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని వోడాఫోన్ టవర్ ను ఆపివేయాలని అధికారులను కోరుతున్నామని కాలనీవాసులు అన్నారు. ఈ విషయం పైన గత వారం రోజుల క్రితం మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని దయచేసి అధికారులు వోడాఫోన్ నిర్మిస్తున్న, టవర్ ను నిలిపివేయాలని అధికారులను కోరుతున్నామని అన్నారు.. ఇంటి యజమాని తనకు ఇష్టం ఉన్నప్పుడు ఇల్లు కట్టుకొని కానీ , వోడాఫోన్ టవర్ నిర్మిస్తే ఊరుకోమని, చుట్టుపక్కల ఇల్లు మొత్తం అతని తీసుకోవాలని అన్నారు, ఇకనుండి మేము వెళ్ళిపోతామని ఆవేదన వ్యక్తం చేశారు, దయచేసి అధికారులు మాకు న్యాయం చేయగలరని కోరారు.



## ప్రమాదంలో పూర్తిగా కాలు పోగొట్టుకున్న శ్రీ గోవిందరాజుల స్వామి గుట్ట దేవాలయం అర్చకులు మురళీకృష్ణ ను

**తెలంగాణ అర్చక వెల్ఫేర్ బోర్డు దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా ఆర్థిక సాయం అందించాలి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ నగరంలోప్రాచీనమైన అతి పురాతనమైన శ్రీ గోవిందరాజస్వామి గుట్ట దేవాలయ అర్చకులు వరయోగుల మురళీకృష్ణ స్వామి గత వారం రోజుల క్రితం జనగామ జిల్లా రఘునాథపల్లి దగ్గర నడిగొండ శివారులో బస్సులో ప్రయాణిస్తున్న సందర్భంగా జరిగిన ప్రమాదంలో మురళీకృష్ణ స్వామి తీవ్రంగా గాయపడి తన ఎడమ కాలును తీసివేయడం జరిగినది. కాలు పూర్తిగా తొలగించిన విషయాన్ని తెలుసుకొని తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనుగుల రత్నాకర్ అదేవిధంగా రాష్ట్ర పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ కూరగాయల మార్కెట్ వర్తక సంగం అధ్యక్షులు జారతి. శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు శ్రీ వరయోగుల సురేష్ విచ్చేసి పరామర్శించడం జరిగినది గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ వరయోగుల మురళీకృష్ణ స్వామి కి బస్సు ప్రమాదంలో కాలు కోల్పోవడం చాలా విషాదకరమని తెలంగాణ అర్చక వెల్ఫేర్ బోర్డు నుండి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సహకారంతో ఆర్థిక సాయం అందే విధంగా ప్రయత్నం చేస్తానని అదేవిధంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి కొండ సురేఖ కి ఈ విషయాన్ని తీసుకువెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మురళీకృష్ణ స్వామికి ఆర్థిక చేయూతనందిస్తానని అదేవిధంగా మురళీకృష్ణ స్వామి కి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నందున అతని భార్యకు కాంట్రాక్ట్ బేసిక్ లో ప్రభుత్వ ఉద్యోగం వచ్చే విధంగా మంత్రి కొండా సురేఖ సహాయము చేసే విధంగా ప్రయత్నం చేస్తానని మురళీకృష్ణ స్వామి కుటుంబానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల దృష్టికి పై విషయాన్ని తెలియచేసి వారి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తానని మాట్లాడడం జరిగినది పిదప రాష్ట్ర పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ మాట్లాడుతూ అతి నిరుపేద కుటుంబం చిన్నపిల్లలు గల మురళీకృష్ణ స్వామికి ప్రమాదంలో కాలు పోవడం చాలా దురదృష్టకరమని వారి కుటుంబానికి దేవాదాయ ధర్మాదాయ శాకామాత్రులైన కొండ సురేఖ కొండా మురళి దృష్టికి పై విషయము తీసుకువెళ్లి ప్రభుత్వపరంగా వలయోగుల మురళీకృష్ణ స్వామి కి తగిన విధంగా న్యాయం చేకూరుస్తామని కొండా సురేఖ ని అతి త్వరలో మురళీకృష్ణ స్వామి ఇంటికి తీసుకువచ్చి పరామర్శించి తగిన విధంగా సహాయ సహకారాలు మంత్రి వర్యులు అందించే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగినది శ్రీ గోవింద రాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి మాట్లాడుతూ శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయంలో గత 30 సంవత్సరముల నుండి ఎటువంటి జీతభత్యాలు లేకుండా స్వామివారి నిత్య కైకర్యములు నిర్వహించుచు భక్తులు ఇచ్చే సంభావనలతో అతన్ని కుటుంబాన్ని పోషించుకుంటున్న మురళీకృష్ణ స్వామికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నందున ప్రభుత్వం అదేవిధంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్పందించి వరయోగుల మురళీకృష్ణ స్వామి కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా మనవి చేయడం జరిగినది పై కార్యక్రమంలో శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు తెలంగాణ అర్చక సమాఖ్య వరంగల్ అర్బన్ అధ్యక్షులు వరయోగుల శ్రీనివాస స్వామి గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణస్వామి దాస్యం వాసు. తిరునగరి ప్రశాంత్. తాడూరి గోపి. జగన్నాథం వెంకటేశ్వర్లు. దాస్యం రంగనాథ్ తోపాటు వికాస తరంగిణి సభ్యులు అయినా అడ్వకేట్ జేఏసీ నాయకులు వోడాపెల్లి శ్యామ్ కృష్ణ విచ్చేసి ప్రమాదంలో కాలు కోల్పోయిన మురళి కృష్ణ స్వామికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తూ ప్రతి ఒక్కరికి విన్నవిస్తూ అతిపెద్ద కుటుంబం అయినా మురళీకృష్ణ కి ప్రతి ఒక్కరూ మానవతా సహాయము అందించి తమరికి తోచిన విధంగా సహాయ సహకారాలు అందించవలసిన దిగా ఓడపల్లి శ్యామ్ కృష్ణ తెలంగాణ అర్చ క వెల్ఫేర్ బోర్డు ధర్మాదాయ శాఖ వారిని అభ్యర్థించారు.

## నూతన ప్రోహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను

**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హసన్పర్తి మండల కేంద్రంలోని టిటిఎస్ సెంటర్లో ఏర్పాటు చేసిన ప్రోహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎక్సైజ్ స్టేషన్ సీఐ దుర్గాభవాని ని కుర్చీలో కూర్చోబెట్టి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం ఈ స్టేషన్ పరిధిలో వచ్చే ప్రాంతాలను అధికారా లలను అడిగి తెలుసుకుని డ్రగ్స్, గంజాయి, గుడుంబా వంటివి లేకుండా నిర్మూలించాలని ఎక్సైజ్ అధికారులకు సూచన చేశారు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూహాసన్పర్తి టౌన్ లో ఎక్సైజ్ స్టేషన్ ఏర్పాటుకు చేసేందుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు గార్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని, విద్యార్థులు, యువత మత్తును వదిలి మైదానాల్లోకి రావాలని, గంజాయి, మత్తుపదార్థాల వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని, యువత వాటికి దూరంగా ఉండాలన్నారు. తాను అడిషనల్ డీసీపీ, నిజామాబాద్ సీపీగా ఉన్నప్పుడు ప్రత్యేక టీమ్స్ వేసి మత్తు పదార్థాల నివారణకు కృషి చేశామని చెప్పారు. మత్తు పదార్థాల నివారణకై ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీంను ఏర్పాటు చేసిందని, ఎక్సైజ్ అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా మత్తు పదార్థాల నివారణకు కృషి చేయాలని అన్నారు.హాసన్ పర్తి సమీపంలో అనేక కళాశాలలు ఉన్నాయని, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఎక్సైజ్ అధికారులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రగ్స్, మత్తు పదార్థాల నివారణకు కృషి చేయాలన్నారు.ప్రజల రక్షణ, శాంతి భద్రతల కోసం ఎక్సైజ్ శాఖ కీలకంగా పనిచేస్తోంది. అక్రమ మద్యం రవాణా, నకిలీ మద్యం తయారీ, గూడ్స్ స్మగ్లింగ్



వంటి చట్టవిరుద్ధ చర్యలను అరికట్టేందుకు ఈ నూతన ఎక్సైజ్ స్టేషన్ మరింత బలంగా సేవలందిస్తుంది. ప్రజల సహకారం, అధికారుల కృషి ఉంటే మండలాన్ని పూర్తిగా అక్రమాల రహితంగా మార్చడం సాధ్యమవుతుంది. ప్రభుత్వ పథకాలను, చట్టాలను ప్రజలకు చేరవేయడంలో ఎక్సైజ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజాభిమానాన్ని చూరగొనాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, హాసన్పర్తి, ఐనవోలు మండలాల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మహేష్ గౌడ్, పాక్స్ చైర్మన్ చల్లా గోపాల్ రెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మండల మహిళ అధ్యక్షురాలు జోరిక పూలక్క, బత్తుల స్వాతి, సీనియర్ నాయకులు కార్యకర్తలు ఎక్సైజ్ వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ డిపిఓ వరంగల్ అర్బన్ చంద్రశేఖర్, స్థానిక ఎక్సైజ్ సిఐ దుర్గా భవానీ, ఎస్ఐ వెంకన్న, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం ఆలయాల అభివృద్ధికి వేగంగా అడుగులు

**ఒక్కోదగ్గర ఒక్కో విధంగా ఆలయాలను అభివృద్ధి. బాసర నుంచి కీసర దాకా అన్ని డెవలప్ చేస్తున్నం దేవాదాయ శాఖ.ప్రజా ప్రభుత్వంలో దేవాలయాల ఆదాయం ఘనంగా పెరిగింది. భక్తులకు ఇబ్బందుల్లేకుండా చేయడమే మా బాధ్యత కొండా సురేఖ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల ఆదాయం గతం కంటే ఘనణీయంగా పెరిగింది. గత ప్రభుత్వంలో పదేండ్లు ముఖ్యమంత్రి చేసిన ఒక నాయకుడు కేవలం ఒక దేవాలయం మినహా మిగతావి అన్నీ నిర్లక్ష్యానికి గురి చేయగా... ప్రజా ప్రభుత్వంలో మాత్రం అన్ని దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి టెంపుల్ ను అభివృద్ధి చేసేందుకు సర్కారు కృషి చేస్తున్నది. అందుకే, ఆదాయం పెద్ద ఎత్తున పెరిగింది. 2023 సంవత్సరం చివరి అంకంలో రాష్ట్రంలోని ఉన్న 699 దేవాలయ సంస్థలను నుంచి రూ. 373.55 కోట్లు ఆదాయం వస్తే... ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాల ద్వారా రూ. 2024లో 544.61 కోట్లు వచ్చినట్టు దేవాదాయ శాఖ గణాంకాలే చెబుతున్నాయి.కార్తీక మాసంలో యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయానికి ప్రజా ప్రభుత్వంలో భారీ ఆదాయం వచ్చింది. ఈ సమయంలోనే స్వామివారిని దర్శించుకున్న మొత్తంగా 20 లక్షల 52 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రజా ప్రభుత్వం భక్తులకు వసతులు కల్పించడం పెరగడంతో భక్తుల సంఖ్య పెరిగిందని ఎండోమెంటు ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. టెంపుల్ కు ఆదాయం 17 కోట్ల 62 లక్షల 33 వేల 331 రూపాయలు వచ్చాయి. అయితే, గతేడాది ఆదాయ 14 కోట్ల 30 లక్షల 69 వేల 481 రూపాయలు వచ్చిన పరిస్థితి ఉంది. మొత్తంగా పరిశీలిస్తే... గతేడాది కంటే 3 కోట్ల 31 లక్షల 63 వేల 850 ఆదాయం స్వామివారి దేవాలయానికి అధికంగా వచ్చింది. అయితే, ఈ ఆదాయం కూడా టెంపుల్ అభివృద్ధికే ఉపయోగించనున్నామని దేవాదాయ శాఖ స్పష్టం చేస్తున్నది. ప్రధాన దేవాలయాల అభివృద్ధిలో పరుగులు వీటితో పాటు రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధిపై ఎండోమెంటు శాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలోని దేవాదాయ శాఖ పెట్టింది. అందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ రూపొందించి వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు ఆలయాల్లో సుమారు రూ.450 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రెడీఅయింది. ముఖ్యంగా చెరువు గట్టు, కొండగట్టు, భద్రాచలం, వేముల వాడ ఆలయాలకు భారీగా నిధులు కేటాయించింది. యాదగిరి గుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ విమాన గోపురానికి 60 కిలోల బంగారు తాపడం పనులు జరుగుతున్నాయి. ఇందులో దేవస్థానం వద్ద నిల్వ ఉన్న 25 కిలోల బంగారంతోపాటు విరాళంగా వచ్చిన 35



కిలోల బంగారాన్ని వినియోగిస్తున్నారు. గోల్డ్ ప్లేటింగ్ తయారీ, ఫిక్సింగ్ చార్జీలకు కలిపి మొత్తం రూ. 8 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నది. రానున్న బ్రహ్మోత్సవాల నాటికి ఈ పనులు పూర్తికానున్నాయి. ఇంకా 17 ఎకరాల్లో రూ.43.79 కోట్లతో వేదపాఠశాల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. దీంతో పాటు వసతి గృహాన్ని ఏర్పాటు చేయడానికి 101 ఎకరాల భూమిని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భక్తుల వసతి కోసం కొండపై డార్మెటరీ హాల్ ఏర్పాటు చేశారు. వైటీడీఏకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించడంతోపాటు పరిపాలనలో పారదర్శకతకు పట్టం కట్టారు. వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.76 కోట్లు మంజూరు చేసింది. దీనిలో అన్నదానం సెంటర్ నిర్మాణానికి రూ.35.25 కోట్లు కేటాయించింది. శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి దేవాలయ అభివృద్ధి, గుడి చెరువు సుందరీకరణకు మరో రూ.20 కోట్లు మంజూరు చేసింది.శరవేగంగా అన్ని ఆలయాల అభివృద్ధి భద్రాచలంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయ అభివృద్ధిలో భాగంగా భూ సేకరణకు ప్రభుత్వం రూ.60.20 కోట్ల నిధులు మంజూరు చేసింది. వరంగల్ లోని శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయ మాడవీధుల ఏర్పాటు, నిర్మాణానికి రూ.30 కోట్లు ప్రత్యేక అభివృద్ధి నిధులు, కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) నిధుల నుండి కేటాయించింది. మాడ వీధుల పనులు పురోగతిలో ఉన్నాయి. దీంతోపాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కొడవటంచశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం, దేవాలయ అభివృద్ధికి రూ.12.15 కోట్లు మంజూరు చేశారు. మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రముఖ కురుమూరి జాతరకు సంబంధించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగానే రూ.110 కోట్లతో కొండపైకి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా స్థానాల లక్ష్మురంలోని

# 46వ జీవో రద్దు చేయకపోతే బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతుంది బీసీ జేఏసీ హెచ్చరిక

**రాజ్యాంగబద్ధంగా 42% బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలని డిమాండ్బీసీల హక్కులు తాకితే ఢిల్లీ వరకు పోరాటం బీసీ నేతల ఘోష**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన హైదరాబాద్ లోని బషీర్ బాగ్ చౌరస్తా లోని సురవరం ప్రతాపరెడ్డి అడిటోరియం హాల్లో రాష్ట్ర బీసీ కుల సంఘాల జేఏసి సమావేశం జరిగింది సమావేశంలో అర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 46 జీవోతో జరుపుతున్న పంచాయతీ ఎన్నికలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని పార్టీ పర రిజర్వేషన్లతో కాదు రాజ్యాంగ బద్దంగా చట్టబద్ధంగా శాస్త్రీయంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరపాలని ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చట్టబద్ధంగా రిజర్వేషన్ల సాధనకై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. ఇచ్చిన మాట తప్పడం సరైంది కాదని,46 జీవోను రద్దు చేసి ఎన్నికలను ఆపి,కోర్టుల్లో న్యాయపోరాటం, కేంద్రంలో రాజకీయ పోరాటం చేయాలని,కాదంటే బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందని కృష్ణయ్య అన్నారు.సమావేశంలో వకులాబరణం కృష్ణమోహన్ మాజీ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మెన్ మాట్లాడుతూ,కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేసి తీరాలని,అసెంబ్లీ సాక్షిగా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానన్న సిఎం మాట నిలుపుకొని ప్రధానిని,రాష్ట్ర పతిని కలిపించి,బిల్లుల ఆమోదంపై ఒత్తిడి పెంచాలని,అవసరమైతే ఢిల్లీని దిగ్బంధించాలని,మాట తప్పి బీసీలను మోసగించడం దుర్మార్గమైన చర్య అని కృష్ణమోహన్ అన్నారు.కొండ దేవయ్య రాష్ట్ర, బీసీ జేఏసి కన్వీనర్, రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ,బీసీ జనాభా దామాషా ప్రకారం మంత్రి వర్గంలో,నామినేటెడ్ పోస్టుల్లో,విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో బడ్జెట్లో లో వాటా,కోటా కేటాయిం చిం చాల్సిందేనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొలాస నరేందర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ,బలహీన వర్గాల రిజర్వేషన్ల అమలుకు,రాష్ట్ర ప్రభుత్వం బలహీనమైన జీవోల జారీ తో,రిజర్వేషన్లు అమలు జరగడంలేదని,పార్టీ గుర్తులు బీఫామ్స్ లేని పంచాయతీ ఎన్నికలకు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామనడం విడ్డూరంగా ఉందని నరేందర్ అన్నారు సమావేశంలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నేతలు ఆర్.వి. మహేందర్ కుమార్ పటేల్ గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు, గంగుల అంజలి యాదవ్ రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం మహిళ అధ్యక్షులు, పొలాస వాసు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కార్యదర్శి,లతో పాటుగా వివిధ బీసీ సంఘాల జేఏసీ నేతలు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డి వైశ్య భవన్లో అధ్యక్ష ఎన్నికల సందడి: నామినేషన్ల స్వీకరణ

ఎల్లారెడ్డి మండల వైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని, ముఖ్యంగా అధ్యక్ష పదవిని ఎన్నుకునే ప్రక్రియ నేడు వైశ్య భవన్లో అధికారికంగా ప్రారంభమైంది. ఈ ఎన్నికల్లో భాగంగా, అధ్యక్ష పదవి కోసం ఆసక్తిగల అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.

**ప్రధాన అభ్యర్థులు:**

ఈ ప్రతిష్టాత్మక అధ్యక్ష పదవికి ఇద్దరు ప్రముఖులు నామినేషన్లు దాఖలు చేశారు: శ్రీ సిద్ది శ్రీధర్ శ్రీ ముత్యపు కిరణ్నామినేషన్ల దాఖలు వివరాలుసోమవారం రోజున ఉదయం నుంచే వైశ్య భవన్లో ఎన్నికల సందడి నెలకొంది. తమ మద్దతుదారుల సమక్షంలో, శ్రీ సిద్ది శ్రీధర్ మరియు శ్రీ ముత్యపు కిరణ్ ఇద్దరూ ఎన్నికల అధికారికి తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తా, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి మరియు మాజీ మండల అధ్యక్షుడు సుదర్శన్ గుప్తా, మహాసభ జిల్లా నాయకులు నంగనూరి శ్రీనివాస్ గుప్తా,ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు వంగపల్లి నాగభూషణం గుప్తా,సీనియర్ నాయకులు కాపార్తి కిషన్, ఆరుగొండ వెంకట్ రాజయ్య, ఎర్ర శ్రీనివాస్ గుప్తా, మరుమళ్ళ వెంకటేశం గుప్తా,ఎల్లారెడ్డి మండల మాజీ ప్రధాన కార్యదర్శి ఓర విట్టల్ గుప్తా, ట్రెజరర్ ఉప్పల సంతోష్ గుప్తా,యువ నాయకులు ముప్పిడి భైరవమూర్తి గుప్తా, చేన్న సతీష్ గుప్తా,ముస్తాల పార్థసారథి గుప్తా, బొందుగుల నాగేష్ గుప్తా, బొందుగుల రాజుగుప్త, త్యార్ల ప్రసాద్ గుప్తా,ఓరా బీమన్న గుప్తా, పలువురు యువ నాయకులు మొదలైన నాయకులు పాల్గొనడం జరిగింది.



# ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి (నాగిరెడ్డిపేట్)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల సందర్భంగా గౌరవ శ్రీ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ అన్న ఆదేశాల మేరకు నాగిరెడ్డి పేట్ మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామంలో ఈ రోజు ఇందిరమ్మ చీరాల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మండల నాయకులు సాయ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు హనుమాన్లు షకిల్ ప్రవీణ్ మరియు గ్రామ మహిళా సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ భూంపల్లి గ్రామంలో మహిళ సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం కోటి మహిళా శక్తి చీరలను పంపిణీ చేసినట్టు తెలిపారు. సమాజంలో మహిళల గౌరవం ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ప్రగతిశీల పథకం అని వెల్లడించారు. మొదటి విడత నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతంలో పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన

## శాసనసభ్యులు మదన్ మోహన్.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ రాజంపేట్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలకు చీరలను అందజేశారు.సభలో మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మహిళల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను ప్రస్తావించారు. ముఖ్యంగా ఇందిరమ్మ క్యాంటీన్, ఇందిరమ్మ హౌసింగ్, మరియు మహిళా శక్తి బృందాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయ సంఘాల కోసం పెట్రోల్ బంక్ స్థాపనకు అవసరమైన భూమిని ప్రభుత్వ అధికారులు ఇప్పటికే గుర్తించినట్టు ఎమ్మెల్యే గారు తెలిపారు. గ్రామ మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని చెప్పారు.అదేవిధంగా, కొండాపూర్ గ్రామంలో ఇందిరా క్రాంతి మహిళా సంఘాల కార్యకలాపాల కోసం ప్రత్యేక భవన నిర్మాణాన్ని త్వరలో చేపడతామని ఎమ్మెల్యే మదన్ మోహన్ హామీ ఇచ్చారు.




# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## మున్సిపల్ కమిషనర్ మహేష్

**ఇన్ ఫినిటి స్కూల్ విద్యార్థులను అభినందించిన మున్సిపల్ కమిషనర్**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి పర్యావరణాన్ని రక్షించాలని ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ అన్నారు. సోమవారం సింగిల్యూజ్ కవర్లతో జరిగే అనర్థాలపై ఎల్లారెడ్డి పట్టణంలోని ఇన్ ఫినిటి పాఠశాల విద్యార్థులు గాంధీచౌక్ వద్ద నృత్యాలతో అవగాహన కల్పించారు. భవిష్యత్ తరాలు సురక్షితంగా జీవించాలంటే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా తిరస్కరించాలంటూ విద్యార్థులు వివిధ రకాల ప్లాస్టిక్ కవర్లు చేతులకు కట్టుకొని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహేష్ మాట్లాడుతూ.. ప్రకృతిని గౌరవిస్తూ కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించిందని, ప్రజలు గమనించాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించామని, 75 మైక్రాన్స్ కంటే తక్కువగా ఉండే ప్లాస్టిక్ను వ్యాపారులు, వినియోగదారులు ఉపయోగించకూడదని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ ప్రతి పౌరు డి సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా భూమిలో కలసిపోయే విస్తరాకు ప్లేట్స్, మట్టిపాత్రలు, పేపరు, క్లాతబ్యాగ్స్, స్టీల్ప్లేట్లు వాడుతూ ప్రతి ఒక్కరి బాధ్యతగా పర్యావరణాన్ని రక్షించాలని కొరకు. ఇన్ ఫినిటి పాఠశాల విద్యార్థులు చేసిన విన్నూత ఆలోచన బాగుందని అభినందించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ విద్యార్థులకు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ పరంజ్యోతి భగవతి ఆలయం 24 వ వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

**మహా అన్న ప్రసాద కార్యక్రమం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయంలో ఈ మంగళవారం రోజున 24 వ వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ సేవకులు మాట్లాడుతూ 24 వ వార్షికోత్సవం సందర్భంగా ఐశ్వర్యం,ఆరోగ్యం, వివాహం,సంతాన ప్రాప్తి,వ్యాపార అభివృద్ధించడం కొరకు శ్రీ పరంజ్యోతి భగవతి ఆలయంలో పూజా కార్యక్రమాలను ఉదయం 10: 30 ల నుండి నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని అన్నారు. మూడువేల మందికి అన్న ప్రసాదాన్ని అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సహకరించిన చిలువేరి మారుతి శ్రీదేవి దంపతులకు కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులు తరలివచ్చి శ్రీ పరంజ్యోతి అనుగ్రహం పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి,ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం విజయ్ కుమార్, డాక్టర్ బాలు,అధ్యాపకులు నవీన్, గోవర్ధన్ రెడ్డి లు పాల్గొనడం జరిగింది.




# రైతులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ షాక్ హామీలన్నీ గాలిలోకే?

**ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి**

**రైతు బందుకు మంగళం సన్నం వడ్ల బోనస్ విడుదలలో నిర్లక్ష్యం**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇవ్వాలని డిమాండ్ .**

**నీలగిరి వార్త ప్రతినిధి ఎల్లారెడ్డి**

రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీల అమలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా వెనక్కి తగ్గిందని రాష్ట్ర జడ్పీటీసీ ల ఫోరం ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడుతున్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో రైతుల కోసం ప్రకటించిన పథకాలు, ఆర్థిక సహాయాలు ఇంకా అమల్లోకి రాకపోవడం వల్ల ఆగ్రహం వ్యక్తమవుతోంది.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రైతు బంధు ఎకరాకు రూ.7,500 చెల్లిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని తెలంగాణ రాష్ట్ర మాజీ జడ్పిటిసి ల ఫోరం ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పుడు రైతులను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

**సన్నం వడ్ల బోనస్పై అలసత్వం**

రాష్ట్ర వ్యాప్తంగా సన్నం వడ్లు కొనుగోళ్లు జరుగుతున్నా బోనస్ విడుదలలో ప్రభుత్వం తీవ్ర ఆలస్యం చేస్తున్నదని రైతులు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు."పొలాల్లో పంటలు కోతపడి గోదాముల్లో దిగబడ్డా రైతుల ఖాతాల్లో బోనస్ జమయ్యే పేరే లేదు" అని వ్యాఖ్యానించారు.

**కళ్యాణ లక్ష్మీ తో పాటు తులం బంగారం హామీ ఎక్కడ?**

ఎన్నికల హడావిడిలో కళ్యాణలక్ష్మీ పథకంలో తులం బంగారం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయంలో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు కనిపించలేదని ఆరోపించారు "మాటలు చెప్పడమే కానీ అమలు మాత్రం ఎక్కడ?" నిలదీశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని రైతులు, బీద కుటుంబాలు మళ్లీ మోసపోయారని విమర్శిస్తున్నాయి."ప్రజలు నమ్మి ఓటు ఇచ్చారంటే అది కేవలం నమ్మకం కాదు బాధ్యత కూడా. ఆ బాధ్యతను ప్రభుత్వం నిర్వర్తించడంలో విఫలమైంది" అని వారు ఆరోపిస్తున్నారు.

**రైతులలో ఆందోళన, ఆవేదన**

పంటలు పండినా లాభాలు రావడం లేదు. ప్రభుత్వ పథకాలు నిలుపుదల అవుతుండడంతో గ్రామాల్లో రైతులలో ఆందోళన పెరుగుతోంది. బోనస్ కోసం, సబ్సిడీల కోసం, వాగ్దానాల కోసం ఎదురు చూస్తూ మళ్లీ ఎన్నికల హామీలే గుర్తొస్తున్నాయని వారు అంటున్నారు.

# విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఎల్లారెడ్డి

**ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ కార్యక్రమం**

**మాడల్ హైస్కూల్ లో నిర్వహించడం జరిగింది.**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

విద్యార్థులకు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, డగ్స్,కోకైన్ విషయంలో ప్రధాన టార్గెట్ యువతను విద్యార్థులును చేస్తున్నారని ప్రతి విద్యార్థి డ్రగ్స్ నివారణపై అవగాహన ఉండాలని ఎక్కడైనా గంజాయి కాని ఏ ఇతర డ్రగ్స్ అమ్ముతు ఉన్నా కోంటున్నా సమాచారం పోలిసులకు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలియజేయగలని,వాడడం వల్ల విచక్షణ కోల్పోయి తప్పులు చేయడం వల్ల కేసుల పాలు అవుతారని మరియు ఆరోగ్యము చేడు పోయి శరీర అవయవాలు దేబ్బతింటాయని ,మీ కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయి కనుక మత్తు పానీయాలకు దూరంగా ఉండి, డగ్స్ రహిత సమాజం కోసం మీ యువకులు సహకరించి దేశానికే ధర్మానికి రక్షకులుగా ఉండలని చజిగిందిఈ కార్యక్రమం లోని పాల్గొన్నవారు ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ సార్ , ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ షకీద్ సార్ , ఎల్లారెడ్డి ఎల్లారెడ్డి పోలీస్ శాఖ ఏ ఎస్ఐ దేవ్ గౌడ్ సార్ , దేవి హాస్పిటల్ డాక్టర్ యశ్వంత్ రామచంద్ర సార్ గారు, మోడల్ హై స్కూల్ ప్రిన్సిపల్ గాంధీ , విశ్వహిందూ పరిషత్ ఎల్లారెడ్డి అధ్యక్షులు నవీన్ , తులసి దాస్, వినోద్, భరత్, రాహుల్, సందీప్ బన్నీ ప్రకాష్ బజరంగ్ దళ్ కార్యకర్తలు.



# ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో ఆనందం

**తిప్పాపూర్ నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో**

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ లో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ అన్నారు సోమవారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో సగ్గు లావణ్య శ్రీనివాస్ నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని సోమవారం గృహ ప్రవేశం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారి ఆనందంలో భాగస్వామ్యం అయ్యారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో కీలకమైందని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రతి నిరుపేద కుటుంబం గౌరవప్రదమైన నివాసం కలిగి, సంతోషంగా జీవించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వమన్న సంకల్పం అని అన్నారు.



# కాశీ అన్నపూర్ణ వాసవి వృద్ధాశ్రమం అపూర్వంగా రజతోత్సవ వేడుకలు

**కొవ్వూరు జగన్ గుప్తా**

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:బి**




కాశీ పుణ్యక్షేత్రంలో ఆర్యవైశ్యుల సేవకు నిదర్శనంగా నిలిచిన శ్రీ కాశీ అన్నపూర్ణ వాసవి ఆర్యవైశ్య వృద్ధాశ్రమం మరియు నిత్యాన్నసత్రం 25 సంవత్సరాల సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా, రజతోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించ డానికి సిద్ధమైంది. ఈ వేడుకలు నవంబర్ 22, 2025 న ఘనంగా ప్రారంభం కానున్నాయి. ముఖ్య కార్యక్రమాలు మరియు వివరాలు:

**కార్యక్రమం ఉద్దేశ్యం:**

లి 25 ఏళ్ల పాటు ఈ ఆశ్రమ నిర్మాణానికి, నిర్వహణకు సహకరించిన దాతలు (డోనర్స్) మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేయడం. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి మరియు అయ్యప్ప సేవ సమితి నాయకుడు నిజాంబాద్ బాపూజీ వచనాలం డైరెక్టర్ కొవ్వూరి జగన్ గుప్తా దంపతులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

**ముఖ్య అతిథి:**

ఈ కార్యక్రమంలో గౌరవనీయులు, మాజీ కేంద్ర మంత్రి (ఎం.పి., రాజ్యసభ) శ్రీ టి.జి. వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ రజతోత్సవ వేడుకలు చిరస్మరణీయంగా ఉండేలా నిర్వహణ కమిటీ అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ బాచు విలాస్ గుప్తా, కోశాధికారి శ్రీ నందకుమార్ దత్తాత్రేయ .

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వేములవాడ కాంగ్రెస్ నేతలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ను సిరిసిల్ల పట్టణంలోని వారి నివాసంలో సన్మానము చేయడం జరిగినది కాంగ్రెస్ పార్టీలో 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా నియమించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీలో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారము ఉన్నా లేకున్నా పార్టీలో పనిచేసిన నాయకులకు తగిన గుర్తింపు కల్పించే విధంగా చూస్తానని అన్నారు వారి తో వేములవాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కూరగాయల కొమురయ్య, నాగుల విష్ణు ప్రసాద్, అంబాటి చందు ఎర్రం రాజు మాజీ సర్పంచ్ ప్రదీప్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యం

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**కథలాపూర్ మండలంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన విప్**

**మండల సమాఖ్య బిల్డింగ్ పరిశీలించిన విప్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



కథలాపూర్ మండల కేంద్రంలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి శ్రీకారంమ హిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యం అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కథలాపూర్ మండల కేంద్రంలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతిలి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వ హించగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేము లవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు.. అనంతరం కథలా పూర్ మండల శ్రీ శక్తి మండల సమైక్య సంఘాన్ని సందర్శించారు..వాటి మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

# మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మావోయిస్ట్ అనంత్ అభ్యర్ధన

**మల్లోజుల వేణుగోపాల్ నిర్ణయాన్ని సమర్థించిన మావోయిస్ట్ అనంత్..**

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర ముఖ్యమంత్రులకు ఎం.ఎం.సి జూన్ మావోయిస్ట్ ప్రతినిధి అనంత్ ఆయుధాలు విడిచి లొంగిపోతామని అభ్యర్థన చేసిన లేఖ సోమవారం వెలుగులోకి వచ్చింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తాత్కాలికంగా ఆయుధాలను వదిలివేస్తూ జనజీవన స్రవంతిలోకి రావాలని సోనూ దాదా, సతీష్, చంద్రన్న నిర్ణయాన్ని సమర్థి స్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాసం పొందేందుకు సిద్ధంగా ఉన్నట్లు తమ లొంగిపోయేందుకు ఫిబ్ర వరి 15,2026 వరకు సమయం ఇవ్వా లని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవీస్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, ఛత్తీస్ ఘడ్ ముఖ్య మంతి విష్ణుదేవ్ సాయిలను అభ్యర్థించారు. ఈ సమయకాలం ఎక్కువగా ఉందని ఇంత సమయం అడగటంలో తమకు రహస్య ఉద్దేశం లేదని నన్ను నమ్మండి అంటూ మావోయిజం నిర్మూలనకు ప్రభుత్వం విధిం చిన గడువు లోపే తము అడుగు తున్న సమయం ఉందని అన్నారు. అప్పటి వరకు మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు సం యమనం పాటించాలని అలాగే భద్రతా బలగాలు అన్ని కార్యకలాపాలు నిలిపివే యాలని కోరుతున్నట్టు తము కూడా పి. ఎల్.జి.ఎ వారోత్సవాలను తాత్కాలికంగా నిలుపుతున్నట్లు తెలిపారు. రెండు వైపుల జరిగే ఈ ప్రయత్నంతో మెరుగైన వాతా వరణం ఏర్పడుతుందని ఒకరితో మరొకరు కమ్యూనికేట్ చేసుకో వడం అందుకోసం ప్రభుత్వాల నుంచి సానుకూల స్పందన ఉంటుందని ఆశిస్తు న్నట్లు తెలిపారు. జూన్ వ్యాప్తంగా ఉన్న మావోయిస్టులు తమ కార్యకలాపాలు నిలిపివేయాలని అనంత్ విజ్ఞప్తి చేస్తూ తన అభ్యర్థనను ప్రభుత్వం రేడియోలో ప్రసారం చేయాలని ప్రభుత్వాని అభ్యర్థిం చారు. దేశంలో ప్రపంచంలో ఎక్కడ ఏం జరుగుతుందో ప్రతి రోజు తెలుసుకోవడానికి తమకు ఉన్న మార్గం రేడియో ఒక్కటే అని మరో మాధ్యమం లేదని అన్నారు. ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులతో సమా వేశమయ్యే అవకాశం ఇవ్వాలని ఆయు ధాలు విడిచే తేదీని ప్రకటిస్తామని భద్రత దళాలు తాత్కాలికంగా కార్యకలాపాలను నిలిపివేయాలని అందుకు ప్రభుత్వం అనుకూలమైన వాతావరణం కల్పిం చాలని కోరారు. మల్లోజుల వేణుగోపాల్ రావు, వాసుదేవ రావులు తమ అభ్యర్థ నలను ప్రభుత్వాలకు సమర్పించాలని ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, యు


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
COMMUNIST PARTY OF INDIA (MAOIST)
(महाराष्ट्र-मध्यप्रदेश-छत्तीसगढ़ स्पेशल जोनल कमिटी)

प्रेस विज्ञप्ति — दिनांक- 22 नवंबर 2025

प्रति,
श्री. देवेंद्र फडणवीस (मुख्यमंत्री-महाराष्ट्र राज्य),
श्री. विष्णुदेव साय/विजय शर्मा (मुख्यमंत्री/गृहमंत्री-छत्तीसगढ़ राज्य),
श्री. मोहन यादव (मुख्यमंत्री-मध्यप्रदेश राज्य),

से अपडेट रहने का, इसके अलावा हमारे पास और कोई उन्नत माध्यम नही है।

हम चाहते हैं कि, तीनों राज्य की सरकारें इस बीच हमें, कुछ जनप्रतिनीधियों से और कुछ पत्रकारों से भी मुलाकात करने का मौका दें, ताकि हम सामूहीक रूप से हत्यार त्यागकर सरकार के पुनर्वास योजना को स्विकारने की निश्चित तारिख की जल्द घोषणा कर सकें। किंतु यह तभी संभव हो पाएगा, जब सुरक्षा बलों के अभियानों को उक्त निश्चित तारिख तक अस्थाई रूप से रोक दिया जाएगा और उक्त प्रक्रिया के लिए सरकार अपनी ओर से अनुकूल माहौल बनाए। इस निवेदन पत्र के जारी होने के बाद हम इस पर सरकार की प्रतिक्रिया का भी इंतजार करेंगे। बेहतर है वह रेडीओ में ही अगले कुछ दिनों तक शाम के प्रादेशिक समाचार के ठीक पहले हमारा यह बयान और अपनी प्रतिक्रिया प्रसारित करें, ताकि यह हमारे साथियों तक जितने जल्दी हो सकें पहुंचे।

इसके बाद हम एक और प्रेस विज्ञप्ति जारी करेंगे और हत्यार त्यागने की निश्चित तारिख की घोषणा करेंगे।

हम, हमारे साथी सोनु दादा और सतीश दादा से भी यह अनुरोध करते हैं कि, वे हमारी बात को तीनों राज्यों की सरकार के पास रखें, और हमें पर्याप्त समय देने की मांग रखें। हम, जनहितैषी जनप्रतिनीधियों से, पत्रकारों से और यु-ट्युबर्स पत्रकारों से भी यह अनुरोध करते हैं कि वे इसमें सरकार और हमारे बीच मध्यस्तता करें और हमारे अपील पर गौर करने के लिए सरकार से बात करें। इसके अलावा वे अपने यु-ट्युब चैनलों पर भी इस समाचार को कवर करें। हम चाहते हैं कि वे इस मामले में MMC जोन में उसी तरह की भूमिका निभाएं, जिसतरह उन्होंने छत्तीसगढ़ और

ట్యూబ్ ఛానల్ జర్నలిస్టులు మావోయి స్టులకు ప్రభుత్వానికి మధ్యవర్తిత్వం వహిం చాలని తమ విజ్ఞప్తి పరిగణనలోకి తీసుకోవాలని అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు.

# అక్రమ కల్లు రవాణా కేసులో ఇద్దరికీ జరిమానా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా మద్నూర్ పోలీసులు భగ్నం చేసిన కల్లు అక్రమ రవాణా కేసులో ఇద్దరికీ ఒక్కొకరికి 5,000 రూపాయల జరిమానా విధింపుమద్నూర్ పోలీసుల దర్యాప్తుతో కల్లు అక్రమ రవాణా కేసు రుజువు.జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర వెల్లడి. తేదీ.17-07-2016 నాడు విశ్వసనీయ సమాచారం మేరకు ఎ 26 8149 నంబరు గల ఆటోలో ఇద్దరు వ్యక్తులు సలాబత్‌పూర్ నుండి దెగ్లూర్ వైపు అనుమతి లేకుండా కల్లు ప్యాకెట్లను రవాణా చేస్తున్నారని తెలిసి,మద్నూర్ ఎస్ హెచ్ ఓ మరియు సిబ్బంది వెంటనే సలాబత్‌పూర్‌లోని తుల్జాహి మెకానిక్ షెడ్ వద్ద ఆటోను ఆపి తనిఖీ చేయగా, గన్నీ బ్యాగుల్లో వదులుగా కల్లు ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. వీరిని విచారణ జరిపి, అమ్మకం లేదా నిల్వకు అవసరమైన చెల్లుబాటు అయ్యే అనుమతులు ఏవీ చూపించలేకపోవడంతో మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో సూమోటో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పరిశోధనలో భాగంగా గ్రామస్తులను విచారించి 1: ఆటో డ్రైవర్ బందర్వార్ మొగులాజీ హుల్లాజీ, దెగ్లూర్, -2: నిమ్మాళ్వార్ సంజయ్ హన్మంత్ రావు, దెగ్లూర్, వీరిని నేరస్తులుగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది.ఇట్టి విషయములో నిందితులపై కోర్టులో అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్ష్యాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని బిచ్కుంద జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె.వినీల్ కుమార్ నిందితులకు ఒక్కొకరికి 5,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది.పోలీస్ తరపున వాదన వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్ గౌడ్, ఈ కేసును సరియైన పద్ధతిలో విచారణ చేసిన మద్నూర్ ఎస్‌హెచ్ఓ యం. కాశీనాథ్, ప్రస్తుత ఎస్‌హెచ్ఓ విజయ్ కొండ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సీడీఓ కె.ఓంకార్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది..



# నూతన వధూవరులను ఆశీర్వదించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి సరిత కనిష్ట పుత్రిక సౌభాగ్య లక్ష్మి పవన్ లను వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ వీధిలో వారి స్వగృహం నందు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు వారితో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు కూర దేవయ్య ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షుడు వారాల దేవయ్య ఉపాధ్యక్షుడు గుమ్మడి రాజేశం గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మానవాడ లక్ష్మీనారాయణ యూట్యూబ్ కళాకారులు వేములవాడ బిత్తిరి సత్తి సాయి తదితర కళాకారులు పాల్గొన్నారు ముందుగా వారికుటుంబ సభ్యులు పెద్ద అల్లుడు బిడ్డ బొడిగే రాజు రజని మనుమరాళ్ళు అక్షయ దీప్తిక తదితరులు ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ కి స్వాగతం పలికి ఆత్మీయ సత్కారం చేయం చేయనైది అనంతరం యెల్ల పోశెట్టి సరిత మాట్లాడుతూ మా ఆహ్వానం మన్నించి వారి అమూల్యమైన సమయాన్ని కేటాయించి విచ్చేసిన ఆది శ్రీనివాస్ కీ కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పతాన్ని అలవర్చుకోవాలి"

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సోమవారం స్ప్రింగ్ ఫీల్డ్స్ హై స్కూల్ లో జరుగుతున్న జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన లో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగ ఎగ్జిబిట్లను అభినందిస్తూ కామారెడ్డి జిల్లాలలో అట్టహాసంగా 550 ప్రాజెక్టులు, ఇన్స్పైర్లో 91 ప్రాజెక్టులు పాల్గొనడం పిల్లల్లో ఉన్న శాస్త్రీయ దృక్పథానికి నిదర్శనమని తెలుపుతూ, ప్రతి విద్యార్థి వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని శాస్త్రీయ దృక్పథాన్ని శాస్త్రీయ ఆలోచనను పెంపొందించుకునే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.



# సంస్థ అభివృద్ధికి సహకారం అందించాలి -జిఎం రాధాకృష్ణ

మందమర్రి ఏరియా జి.ఎం కార్యాలయంలో జిఎం ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన సోమవారం యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఫేజ్ టూ భాగంగా డిసెంబర్ మూడోవ తేదీన పర్యావరణ ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుర్తింపు సంఘం ఏ ఐ.టీ.యూ.సీ, సహా అన్ని కార్మిక సంఘాల నాయకులు పర్యావరణ భిప్రాయ సేకరణకు సహకరించి సింగరేణి అభివృద్ధికి, ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి పొందుతున్న ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిఎం రాధాకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జి.ఎం లలితేంద్రప్రసాద్, ఏఐటియుసి బ్రాంచెస్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఐ.ఈ.డి ఎస్.ఈ కిరణ్ కుమార్, కే వెంకటరెడ్డి అడిషనల్ మేనేజర్ ఎన్విరాన్మెంటల్ డిపార్ట్మెంట్, అక్బర్ అలీ, సి.వి రమణ, కాంపల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, వెంకటస్వామి, అల్లి రాజేందర్, మేడిపల్లి సంపత్,బడికెల సంపత్, డి రమేష్, ప్రదీప్ కుమార్, పార్వతి రాజిరెడ్డి పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం బొప్పాస్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుడు నిర్మించుకుంటున్న ఇంటినిర్మాణానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సోమవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు స్వంత గృహాల కల నెరవేరుతున్నదని తెలిపారు. లబ్ధిదారులందరికీ నాణ్యమైన ఇళ్లు నిర్మించబడేలా అధికారులు పర్యవేక్షణ సాగించాలని ఆదేశించారు. గ్రామంలో సామాజిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.లబ్ధిదారుడు భూమిపూజ అనంతరం పనులు వేగవంతంగా ప్రారంభించి త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు .భూమిపూజ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, సువర్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన మూడు రోజుల క్రీడలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**




మందమర్రి ఏరియాలో మూడు రోజుల పాటు జరిగిన సోక్లస్ట్ క్రీడలు ఆదివారం ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమంలో డైరెక్టర్లు కే.వెంకటేశ్వర్లు, ఎం. తిరుమల రావు, బి.వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరు కాగా ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతు సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు ఈ సంవత్సరం సోక్లస్ట్ ఆటలను నిర్వహించడం జరుగు తుందని కృతజ్ఞతలు తెలియజేశారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని జీవితంలో క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కే.రఘు కుమార్, జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఓ.టు జి.ఎం లలితేంద్ర ప్రసాద్, కే కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, అబ్దుల్ ఖాదీర్ పాల్గొన్నారు.

# నాలుగు ఆలయాలకు ధూప దీప నైవేద్యం పథకం మంజూరు

## షబ్బీర్?అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

నాలుగు ఆలయాలకు ధూప దీప నైవేద్యం పథకం మంజూరు: షబ్బీర్?అలీ నియోజకవర్గంలోని నాలుగు ఆలయాలకు ధూప దీప నైవేద్యం పథకం మంజూరైందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలిపారు. ఈ మేరకు సోమవారం పార్టీ కార్యాలయంలో సంబంధిత ఆలయ పూజారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖతో మాట్లాడి నాలుగు దేవాలయాలకు దీపదూప నైవేద్య పథకం మంజూరు చేయించినట్లు చెప్పారు. దేవాదాయ శాఖ పరిధిలో అనేక ఆలయాలు ఉన్నప్పటికీ అవి దూపదీప నైవేద్యానికి నోచడం లేదన్నారు. వాటికి ఏళ్ల నాటి చరిత్ర ఉన్నా నిర్వహణ లేక శిథిలావస్థకు చేరాయని తెలిపారు. విశిష్టత కలిగిన ఆలయాలను గుర్తించి నిత్యం పూజలు నిర్వహించేందుకు, అర్చకులకు కనీస వేతనం, ఆలయాల నిర్వహణకు కనీస ఖర్చుల కింద ప్రభుత్వం నెలనెలా నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. ఆలయ పూజారికి రూ.6 వేల చొప్పున, ఆలయ నిర్వహణకు రూ.4 వేల చొప్పున మొత్తం రూ.10వేల పూజారి ఖాతాలో జమ చేయనుందన్నారు. మహిళల ఆత్మగౌరవానికి కోటి చీరలు మహిళల ఆత్మ గౌరవానికి కోటి చీరలు అందించడం జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పేర్కొన్నారు. సోమవారం ఆయన దోమకొండ మండల కేంద్రంలో నిర్వహించిన మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక ప్రగతి రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని తెలిపారు. మహిళ శక్తి తెలంగాణ శక్తి అని అభివృద్ధి యాత్రలో మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. బీజేపీ ఓట్ల



చోరీకి పాల్పడుతోంది.. ఎన్నికల సమయంలో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతుందని షబ్బీర్ అలీ ఆరోపించారు. దోమకొండ మండల కేంద్రంలో ఓటు చోరీపై నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ సంతకాల సేకరణ ఉద్యమం ద్వారా ప్రజలు తమ ఓటు హక్కు గురించి చైతన్యవంతులై, రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు.

# విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు బీమా చెక్కుల పంపిణీ"

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త::**

విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు కానిస్టేబుళ్ల కుటుంబాలకు ఎస్బిఐ పోలీస్ సాలరీ ప్యాకేజ్ కింద ఒక్కో కుటుంబానికి ?1 కోటి ఇన్సూరెన్స్ చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీ మరియు ఎస్బిఐ రీజినల్ మేనేజర్. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబాలకు అండగా ఉంటుంది . ఈ సంవత్సరం జరిగిన రెండు దుర్ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ ప్రయోజనాలను అందజేశారు. విధి నిర్వహణలో మార్చి నెలలో గాంధారి పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ వడ్ల రవికుమార్ రాత్రి విధుల్లో ఉండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించి నాడు అదే విధంగా ఏప్రిల్ నెలలో పిట్లం పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ కె. భూచ్చయ్య చారి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పోలీస్ సాలరీ ప్యాకేజ్ స్కీమ్ కింద ప్రతి కుటుంబానికి ?1 కోటి చొప్పున ఇన్సూరెన్స్ చెక్కులను జిల్లా ఎస్పీ , ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వారి బృందంతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సందర్భంగా మాట్లాడుతూ,జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పోలీస్ సిబ్బంది తమ శాలరీ ఖాతాలను పోలీస్ సాలరీ ప్యాకేజ్‌లోకి మార్చుకోవడం ఎంతో అవసరమని సూచించారు. అనుకోని ఘటనల సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించేందుకు ఈ ప్యాకేజీ ఎంతగానో సహాయపడుతుందని పేర్కొన్నారు. అలాగే, ఇన్సూరెన్స్ రూపంలో లభించే మొత్తాన్ని పిల్లల భవిష్యత్తు విద్యా అవసరాలు మరియు కుటుంబ అవసరాల కోసం సమర్థవంతంగా వినియోగించుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. విధి నిర్వహణలో ప్రజల రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సేవచేసిన కానిస్టేబుల్లు





స్వర్గీయ రవికుమార్ మరియు భూచ్చయ్య చారి సేవలను స్మరించుకుంటూ, వారి కుటుంబాల భవిష్యత్తు భద్రత కోసం వారి కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారుకేవలం రెండు నెలల్లోనే స్వర్గీయ రవికుమార్ భార్య సౌఖ్య ని డిపిఓలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమించినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. అలాగే, స్వర్గీయ రవికుమార్ భార్య సౌఖ్య మరియు బుచ్చయ్య చారి గారి భార్య రుక్మిణి ,ఎస్బిఐ బ్యాంక్ ద్వారా తమ కుటుంబాలకు అందిన ఆర్థిక సహాయానికి జిల్లా ఎస్పీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి, ఎస్బిఐ బ్యాంకు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయల అడ్మినిస్ట్రేటివ్ అధికారి కే. లింగనాయక్ గ, సూపరింటెండెంట్ శ్రీ ఎస్.కే. జమీల్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూధన్, జూనియర్ అసిస్టెంట్ అపూర్వ పాల్గొన్నారు.

# దేశాయ్ బ్రదర్స్ యాజమాన్యం కార్మికులను చేస్తున్న ఆర్థిక దోపిడీ కి వ్యతిరేకంగా పోస్ట్ కార్డుల ఉద్యమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

దేశాయ్ బ్రదర్స్ యాజమాన్యం కార్మికులను చేస్తున్న ఆర్థిక దోపిడీ కి వ్యతిరేకంగా పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నిజామాబాదు రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ వేల్లడించారు. పాల్వంచ మండలంలోని పరీద్పేట గ్రామం లో సోమవారం నాడు కార్మికులను నిలువు దోపిడీ చేస్తున్నా దేశాయి బ్రదర్స్ దోపిడీనీ అరికట్టాలనీ దేశాయి బ్రదర్స్ బీడీకార్మికుల తో పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ : కార్మిక శ్రమ దోపిడీ చేస్తూ ఒక్క కార్మికురాలు వద్ద ఒక 1000 బీడీలకు పది రూపాయల చొప్పున సుమారుగా 70 వేల మంది కార్మికుల పొట్ట కొడుతూ కోట్ల డబ్బులను దేశాయి కంపెనీ యాజమాన్యం దండుకుంటున్నారన్నారు. చట్ట వ్యతిరేకంగా కనీస వేతనాల చట్టాన్ని ఉల్లంఘిస్తూ, కనీస వేతనాల ఒప్పందని కాలరాస్తూ బీడీ కార్మికులను దోచుకోవడం సిగ్గుచేటు అన్నారు. లేబర్ అధికారుల ముందు వేతనాల ఒప్పందం అమలు పై సంతకం చేసి దొడ్డిదారిన టేకేదారులను మధ్యవర్తులుగా పెట్టుకొని పది రూపాయలు చొప్పున ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. టేకదారు కార్మికుల పక్షాన నిలబడాల్సింది పోయి యజమానియానికె వత్తాసు పలకడం పనికి మాలిన తనమన్నారు. ఇది తగదన్నట్లు పిటారా పేరుతో నాసిరకం తినుబండారాలను ఎలాంటి లైసెన్సులు లేకుండా దొడ్డిదారి నా కార్మికులకు అంటగడతు అటు ప్రభుత్వాన్ని ఇటు కార్మికులను మోసం చేస్తున్నారన్నారు. అనుమతి లేకుండా కార్మికులకు బలవంతన అంటగడుతున్నా



రన్నారు. వేయి భీడీలకు సరిపోయే నాణ్యమైన ఆకు, దారము, తంబాకు ఇవ్వకుండా కార్మికులను నిండా ముంచుచుతున్నారన్నారు. దేశాయి బ్రదర్స్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పలు దపాలుగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ దేశాయి బ్రదర్స్ యాజమాన్యం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా తమ డిమాండ్స్ ను నెరవేర్చకుంటే మా పోరాటాలను తీవ్రం చేసి చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ,తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్, కార్మికులు గుండమ్మ ఎంకొల్ల స్వప్న పొన్నాల స్వప్న భారతమ్మ సామల తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న జరిగే జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయండి

## సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో డిసెంబర్ 3న జరిగే సిఐటియు మూడో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఈ సభలకు జిల్లా నలుమూలల నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు ఈ మహాసభల్లో గత కార్యక్రమాలను సమీక్షించుకుని రానున్న కాలంలో జరిగే ఉద్యమ రూపాన్ని నిర్మించుకునేందుకు ఈ మహాసభలో చర్చిస్తామన్నారు ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను , కాంట్రాక్టు ఉద్యోగులను రోడ్డున పడేసే చర్యలకు పాల్పడుతునాయని అన్నారు కార్మికులు తమ హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం సంఘం ఏర్పాటు చేసుకొని సమ్మెలు ధర్నాలు పోరాటాలు నిరసనలు వ్యక్తం చేసే హక్కు తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోర్టులను కొత్త చట్టాలను తీసుకొచ్చి కార్మికులు పోరాడి ప్రాణాలర్పించి తీసుకొచ్చిన పని గంటల విధానాన్ని తొలగిస్తూ దేశంలో ఉన్న లక్షలాది మంది కార్మికులను పొట్టలు కొట్టే పని బిజెపి ప్రభుత్వం చేస్తుందని అందుకే ఈ విధానాలను ప్రతిఘటించే అవసరం ఉందన్నారు కాబట్టి జిల్లాలో ఉన్న కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ నిరసనను వ్యక్తం చేస్తూ ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ముదాం అరుణ్ కుమార్ రాజనర్సు తదితరులు పాల్గొన్నారు



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కృషి చేయాలి

### పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ నీలగిరి వార్త:**



తెలంగాణ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ, పిసిసి మహేష్ కుమార్ గౌడ్ గారి నివాసంలో,శాలువాతో సన్మానించారు,ఈ సందర్భంగా పిసిసి మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణ అభివృద్ధికై తనవంతు సహాయ, సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలనీ కోరారు.

# ప్రేమ పేరుతో వ్యక్తి మోసం చేశాడని విద్యార్థిని ఆత్మహత్య

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో ఇంటర్? విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ప్రేమించిన వ్యక్తి పెళ్లికి నిరాకరించాడని బలన్మరణానికి పాల్పడింది.టీనేజీలో ప్రేమ వ్యవహారాలు విలువైన జీవితాలను బలి తీసుకుంటున్నాయి. ఫలితంగా తల్లిదండ్రులకు తీరని శోకం మిగులుతోంది.కామారెడ్డి పట్టణంలోని వాంబే కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని ఇంట్లోని బాత్ రూంలో సోమవారం ఉరి వేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు కొనఊపిరితో ఉన్న బాలికను జీజీహెచ్?కు తరలించగా వైద్యులు సీపీఆర్ చేసి ప్రాణాలు నిలిపే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. స్థానికుల కథనం ప్రకారం.. రాజీవ్ నగర్ కాలనీకి చెందిన ఓ మైనర్ యువకుడితో బాలికకు ప్రేమ వ్యవహారం కొనసాగింది. అయితే పెళ్లి విషయంలో సదరు యువకుడు నిరాకరించడంతో మనస్తాపం చెందిన బాలిక సోమవారం ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# అక్రమ కేసులు పెడతా

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అభిమానులకు అక్షరం ముసుగు అల్లరి చంద్రయ్య లకు నడుమ గలాటా జరిగిన ఘటన సోమవారం రాత్రి మందమర్రి మార్కెట్ బస్టాండ్ ప్రాంగణంలో చోటుచేసుకుంది. భారత దేశ ముఖ చిత్రమే పూర్తి తప్పు అంటూ చేసే వ్యాఖ్యలకు కొన్నేళ్లుగా స్థానిక భారత్ బేకరి అడ్డగా మారింది. గత కొన్ని రోజుల క్రితం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది అనంతరం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రేమ్ సాగర్ రావును అగౌరవపరుస్తూ, అబిమానులను అవహేళన చేసిన చంద్రయ్యను నిలదీశారు పి.ఎస్.ఆర్ అభిమానులు. ఈ క్రమంలో ఒకరినొకరు నెట్టివేసుకోవడంతో గుంపులో ఉన్న శాంతికాముకుడు పెద్దన్నగా అడ్డు చెప్పి గొడవ సద్దుమణిగించారు. వెంటనే చంద్రయ్య అక్రమ కేసులు పెడతానని తనకు బలం ఉందని అక్కడి నుంచి వెళ్ళిపోయారు. ఈ ఘటన పై మార్కెట్ ఏరియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది.



# లక్ష్మీపేట లో గిరిజన మహిళలు ఖాళీ బిందెలతో నిరసన

**వి మాడుగుల నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా. వి.మాడుగుల మండలం.తాటిపార్తి పంచాయతీ. లక్ష్మిపేట గ్రామానికి ఇంటింటి కొలాయి ఏర్పాటు చేయాలని లక్ష్మి పేట గ్రామంలో ఖాళీ బిందెలతో బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు వీరికి మద్దతుగా ఆదివాసి గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి మాట్లాడుతూ లక్ష్మిపేట గ్రామంలో సుమారు 15 కుటుంబాలు నివసిస్తున్న గిరిజన గ్రామంలో నెల రోజుల నుండి మంచినీరుకు ఇబ్బందులు పడుతున్నారు గ్రామంలో ఉన్న ఒక బోరు నీరు రాకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారని గ్రామస్తుల సొంత నిధులతో బోరు రిపేర్లు చేయిస్తున్నారని 2023 - 2024 సంవత్సరంలో ఇంటింటి కూళాయిలు ఇస్తామని అధికారులు రిగ్గుతో బోరు తీయడం జరిగింది మూడు సంవత్సరాలైనా ఇంతవరకు ఇంటింటి కోళాయి ఏర్పాటు చేయకపోవడం వలన గిరిజన మహిళలు గిరిజనులు పశువులు త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారు స్కూల్లో ఉన్న మోటార్ మంచినీరు పామాయిల్ తోటలో ఉన్న మోటార్ నీరుని వాడుచున్నారు తక్షణమే బోరు బాగు చేసి త్రాగునీరు అందించి ఇంటింటి కోలాయిలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు లేనిపక్షంలో ఖాళీ బిందెలతో ఎంపీడీవో ఆఫీస్ వద్ద గ్రామస్తులతో నిరసన కార్యక్రమం చేపడతామని నరసింహమూర్తి అన్నారు ఈ కార్యక్రమంలో తామర్ల. లక్ష్మి. ఉయ్యాల. చిన్నమ్మలు. తామర్ల. చిన్నమ్మలు. ఆగరి. పోతురాజు. వరహాలమ్మ. గిరిజనులు పాల్గొన్నారు.



## రైతన్న మీకోసం కార్యక్రమం పాల్గొన్న టిడిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ.పంగిడి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం లో ఇంటింటికి వెళ్లి రైతులను కలిసి వారికి ప్రభుత్వం ఇస్తున్న పథకాలు గురించి వివరించిన ఐ పంగిడి గ్రామ తెలుగుదేశం నాయకులు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం కొవ్వూరు మండలం ఐ పంగిడి దేచర్ల గ్రామాలలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి రైతుకు ప్రభుత్వం ఇస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా రైతుల అకౌంట్లో వేసిన అమౌంట్ మీ అకౌంట్లో జమ అయిందా లేదా లేనట్లయితే మీ వివరాలను మాకు తెలపండి అని రైతులకు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ సెక్రటరీ దాసరి ముత్యం గ్రామ కమిటీ అధ్యక్షుడు బొల్లా నాగరాజు బీసీ సెల్ ఆర్గనైజింగ్ డైరెక్టర్ కామన బుల్లి రాజు గ ఆర్గనైజింగ్ డైరెక్టర్ ముప్పిడి కుమార్ స్వామి గ్రామ ట్రెజరీ బెజవాడ గోవిందరాజు కొడవలి పోసెంద్ర సిరిబొమ్మల శివకుమార్ బుడిగిన రత్నం రాజు కొనకళ్ళ రాజేష్ కోమటి సత్యనారాయణ కోమటి శ్రీను మరియు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.



# మంచాల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని మంచాల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశం మేరకు వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగ శాఖలు కలిసి సోమవారం నుండి ఈనెల 29వరకు ప్రతి గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ అధికారిని తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావాలి. ఐదు సూత్రాలను లక్ష్యంగా చేసుకొని ప్రతి రైతు కుటుంబాన్ని సందర్శించి వారికి వ్యవసాయం రంగంలో సుస్థిర అభివృద్ధిని తీసుకు రావడం. ప్రభుత్వం వారు నిర్దేశించిన ఐదు సూత్రాలు- శాస్త్రీయ వ్యవసాయంతో రైతులకు గిట్టుబాటు, ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం, రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించడం, పండించిన పంటకు మరింత విలువ జోడించడం, వ్యవసాయ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెటింగ్ కల్పించడం,ఈ సర్వే కొరకు గ్రామస్థాయిలో టీం లను ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్కొక్క టీం లో గ్రామ వ్యవసాయ సహాయకులు/ గ్రామ ఉద్యాన సహాయకులు, వెటర్నరీ అసిస్టెంట్, గ్రామ రెవెన్యూ అధికారి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అభ్యుదయ రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఉంటారు.ప్రతి రైతు కుటుంబాన్ని కలిసి ఐదు సూత్రాలను వివరించడం మరియు వారి వ్యవసాయ రంగంలో వారికి కావలసినటువంటి మార్పులను అడిగి తెలుసుకోవడం వారి సలహాలను తీసుకొని సందేహాలను నివృత్తి చేయడం జరుగుతుంది.ఈ సర్వేలో ఒక రైతు కుటుంబాన్ని కలిసినప్పుడు వారికి ముఖ్యమంత్రి సందేశాన్ని కరపత్రం రూ పంలో ఇవ్వడం మరియు ఐదు సూత్రాలకు సంబంధించిన కరపత్రాలను రైతులకు అందించడం



జరుగుతుందన్నారు.రైతులకు ఏ పి ఏ ఐ ఎం ఎస్ రైతు యాప్ ను రిజిస్ట్రేషన్ చేయించడం జరుగుతుంది. ఈ యాప్ లో రైతు యొక్క పొలం వివరములు, తాజా వ్యవసాయ సూచనలు, ముందస్తు చీడపీడల సమాచార వివరములు, మార్కెట్ పంట ధరలు విషయంల గురించి రైతులు నేరుగా వారి స్మార్ట్ ఫోన్ ద్వారా తెలుసుకొని అవకాశం ఉంటుంది. ప్రతి రైతు కుటుంబానికి అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ నగదు అందుతుందా లేదా అనే విషయాన్ని ఈ సర్వే ద్వారా తెలుసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని అంతటినీ నమోదు చేయడానికి ప్రభుత్వం వారు ఒక మొబైల్ అప్లికేషన్ కూడా ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.

## వైసిపి రైతు విభాగం అధ్యక్షుడిగా జాజిమొగ్గల ఈశ్వరరావు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



చీడికాడ మండలం బైలపూడి గ్రామానికి చెందిన జాజిమొగ్గల ఈశ్వరరావు గారిని రైతు విభాగం అధ్యక్షులుగా నియమించినట్టు పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన పార్టీ స్థాపించిన దగ్గర్నుంచి పార్టీ బలోపేతం కోసం కష్టపడుతూ పార్టీ కోసం కృషి చేశారు. నా కష్టాన్ని గుర్తించి ఇంత చక్కటి గౌరవం ఇచ్చిన మాజీ ఉప ముఖ్య మంత్రివర్యులు బూడి ముత్యాల నాయుడు కి బైలపూడి గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ రుణ పడి ఉంటారని అలాగే మండలంలో ఉన్న రైతులందరికీ ఎల్లప్పుడు ఏ విషయమైనా అందుబాటులో ఉంటానని ఈశ్వరరావు తెలిపారు.

## ఆత్మీయ కలయికకు వన సమారాధనలే వేదికలు

### ఏ.పి. హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్య బాబు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

తూర్పు కాపుల ఆత్మీయ కలయికకు వన సమారాధనలు వేదికలవుతాయని ఏ. పి. హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు అన్నారు. డిసెంబర్ 14న నిర్వహించనున్న తూర్పు కాపు వన సమారాధన గోడ పత్రికను సోమవారం చోడవరం సాయిరాం గ్రాండ్ లో బత్తుల తాతయ్య బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. మండలంలోని గౌరీపట్నం సూర్యనారాయణ స్వామి ఆలయం వద్ద నిర్వహించ తలపెట్టిన వన సమారాధనకు అందరు సభ్యులు సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.



## అన్నదాతకు అండగా ఉంటాం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు రైతు సేవా కేంద్రాన్ని కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో రైతుల వద్దకు వెళ్లి రైతుల పంటల పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రిలు నాదెండ్ల మనోహర్.. కందుల దుర్గేష్ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మండలంలో పలువురి రైతులకు ఆధార్ అప్డేట్ కాకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేసిన మంత్రి మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం దొమ్మేరు గ్రామంలో రైతులు పండించిన పంట పొలాల్లో వెళ్లి రైతులతో పంటల పరిస్థితి ధాన్యం తోకంరైతులతో పంటల పరిస్థితి ధాన్యం తుకం గోనెసంచుల లభ్యత కొనుగోలు విధానాలు ధాన్యం నాణ్యత పరిశీలించి రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ తీసుకున్న ఉపయుక్తమైన సంస్కరణలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమల్లో ఉన్నాయి అనే దిసగా పరిశీలిస్తున్నాం...-కనీవినీ ఎరుగని విధంగా రాష్ట్రంలో 50 యొక్క లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.-ప్రభుత్వం అందించిన భరోసాతో అన్నపూర్ణ లాంటి తూర్పుగోదావరి జిల్లా రైతులు ఉత్సాహంగా పంటలు పండించడం అభినందనీయమన్నారు..ు రైతులను ఆదుకునే దిశగా రైస్ మిల్లర్లు కృషి చేయాలని రైతులకు కనీసం మద్దతు ధర కల్పించేలా ప్రయత్నించాలన్నారు..ు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 32వేల లారీలు, ట్రాక్టర్లతో ధాన్యాలను మిల్లులకు చేర్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు.ు 16,000 మంది సిబ్బందితో రైతు సేవా కేంద్రాలు రైతులకు సేవలందిస్తున్నాయన్నారు. ు రైతు ఎక్కడ ఉన్న తన వాట్సఅప్ నెంబర్ తో ఉన్నచోటనే తన కల్లం లోనే ధాన్యాన్ని అమ్ముకునే వినూత్న విధానాన్ని తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందన్నారు..ు కొవ్వూరు నియోజకవర్గం లో ధాన్యం సేకరణ 80% పూర్తి కావడం అభినందనీయమన్నారు.ు రానున్న వర్షాల నేపథ్యంలో రైతులు ఆందోళన చెందకుండా ధాన్యం తడవనీయకుండా ఉచితంగానే రైతు సేవా కేంద్రాల నుంచి తార్పాలిన్ అందిస్తున్నామన్నారు. రైతులను గౌరవిస్తూ రైస్ మిల్లర్లు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలను ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.., ఈ కార్యక్రమంలో జెసి మేఘస్వరూప్, ఆర్డిఓ రాణి సుస్మిత, మాజీ ఏఎంసి చైర్మన్ హరిబాబు, ఆయా శాఖల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# డీ పట్టా భూమి ఆక్రమణకు యత్నాలు!



35 ఏళ్లుగా సాగులో నా భూమి ఆక్రమణ కు ప్రయత్నాలు!?

న్యాయం కోసం ఒంటరి మహిళ సీతా రామనేశ్వరి పోరాటం!?

స్పందించని అధికార యంత్రాంగం!

కనిపించిన వారి కల్లా చేతులెత్తి మొక్కుతున్న బాధితురాలు!??

**బుచ్చయ్యపేట నీలగిరి వార్త ప్రతినిధి**

సాగుకు ఉపయోగపడకుండా ఉన్న భూమిని సాగులోకి తీసుకొచ్చి 35 ఏళ్లుగా సాగు చేస్తూ డి పట్టా పొందిన భూమిని కొంతమంది అక్రమార్కులు ఆక్రమించేందుకు చూస్తుండడంతో బాధితురాలు కనిపించిన వారి కల్లా చేతులెత్తి మొక్కుతూ కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సంఘటన అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం తైపురం గ్రామానికి చెందిన సీతా రామనేశ్వరి మన కుటుంబంతోసుమారు 35 సంవత్సరాలుగా తైపురం గ్రామంలో నివసిస్తున్నామనీ, భూమి లేని నిరుపేద కుటుంబం కావడంతో, తమ భర్త సీతా రాముతో కలిసి కొండ ప్రాంతంలోని భూమిని శ్రమతో శుభ్రం చేసి, తుప్ప డొంకలు తొలగించి, సాగుకు అనువుగా మార్చుకున్నామని తెలిపారు. ప్రభుత్వ విధానాల ప్రకారం ఆ భూమికి అప్పటి ప్రభుత్వం డీ-ఫారం పట్టా ఆమె భర్త సీతా రాము పేరుతో మంజూరు చేసింది. సర్వే నెంబర్ 285 /2.పట్టా పొందిన తర్వాత దంపతులు ఆ భూమిలో జీడిమామిడి తోట ఏర్పాటు చేసి, అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ తోటను చూసుకుంటూ వారి జీవనం సాగింది. ప్రతి సీజన్‌లో పండిన దిగుబడిపై ఆధారపడుతూ, కెనరా బ్యాంక్ నుండి క్రాప్ లోన్ తీసుకుని సాగుకు పెట్టుబడి పెట్టి, పంట చేతికొచ్చిన వెంటనే ఆ రుణం తీర్చేసే జీవన విధానం కొనసాగించేవారు.ఇదిలా ఉండగా, ఆమె భర్త సీతా రాము 2020లో అనారోగ్యంతో మరణించడంతో, ఆయన పేరుతో జమయ్యే రైతు భరోసా, పీఎం కిసాన్ యోజన వంటి ప్రభుత్వ పథకాలు ఆగిపోయాయి. తదనంతరం, భూమి వారసత్వ ప్రక్రియలో భాగంగా, అప్పటి మండల రెవెన్యూ అధికారులు ఆ భూమిని సీతా రామనేశ్వరి పేరుకు మార్చి, ప్రస్తుతం ఆమె పేరుతోనే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాల లబ్ది పొందెల సాయం చేశారన్నారు,అయితే, భూముల




రేట్లు పెరగడంతో, ఆమె ఒంటరి మహిళ అనే అంశాన్ని దుర్వినియోగం చేస్తూ, తన భర్తకు తమ్ముళ్లైన సీత రమేశ్వరరావు, సీత ఎర్రి నాయుడు, సీత అర్జున్ రావు అనే ముగ్గురు వ్యక్తులు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. గతంలో వీరు తనపై దాడి చేయడంతో, ఆమె స్థానిక బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు వీరిపై ఎఫ్ .ఐ. ఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.తదుపరి విచారణలో, “ఈ భూమిలో మీకు సంబంధం ఏమిటి?” అనే అనుమానాలతో, అప్పటి ఎస్సై, ఎమ్మార్వో ఇద్దరూ ఈ ముగ్గురు వ్యక్తులపై బైండోవర్ చేసి నీ భూమికి ఎటువంటి భయం లేదు, అని అప్పటి మండల రెవెన్యూ అధికారి హామీ ఇచ్చారన్నారుతన భూమి రోడ్డు పక్కన ఉండడంతో, ప్రజలు చెత్త వేయడం, పంటను నాశనం చేయడం, భూమిలోకి వచ్చి పంటకు నష్టం చేయడం వంటి సమస్యలు తరచూ ఎదురయ్యాయి. తమ శ్రమతో సాగుచేసుకునే భూమి నష్టపోతున్నామనే ఆందోళనతో, తన సరిహద్దులు ప్రకారం భూమి చుట్టూ ఫెన్సింగ్ లైన్ వేసుకొని, అక్కడే భద్రత కోసం ఒక చిన్న రేకుల షెడ్డు నిర్మించి నివాసం ఉంటున్నామని ఆమె తెలిపారు. ఇంత జరిగినప్పటికీ, ఇటీవల మళ్లీ ఆమెను బెదిరిస్తూ, స్థానిక రాజకీయ నాయకుల అండతో భూమి వాటా ఇవ్వకపోతే తిరిగి దాడులు చేస్తామని బెదిరింపులు వచ్చాయని సీతా రామనేశ్వరి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “నేను ఒంటరిగా జీవిస్తున్నాను. మా భర్తతో కలిసి శ్రమించి సాగు చేసుకుంటున్న ఈ భూమినే మా జీవనాధారం. భయం, బెదిరింపులు, ఆక్రమణ యత్నాల మధ్య జీవితం వేధిస్తోంది. నాకు న్యాయం చేయాలి” అంటూ ఆమె మండల రెవెన్యూ అధికారులు, పోలీసులు, ప్రజా ప్రతినిధులను కోరారు.

# నకిలీ బెల్లం ప్రాణాలతో చెలగాటం!





రాజాం వై జంక్షన్ లో నకిలీ బెల్లం గుట్టురట్టు.

హానికర రసాయనాలే నకిలీ బెల్లం ముడి సరుకులు

చోద్యం చూస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బెల్లం వ్యాపారస్తులు.

**బుచ్చయ్యపేట నీలగిరి వార్త ప్రతినిధి**

సాధారణంగా రైతులు తయారుచేసే బెల్లం ఉపయోగిస్తే ఆరోగ్యానికి హానికరం కాదని ప్రతి ఒక్కరూ భావిస్తారు. ఇదే అదునుగా భావించి కొంతమంది అక్రమార్కులు నకిలీ బెల్లాన్ని రసాయనాలతో తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు కానీ సంబంధిత ఆహార భద్రత అధికారులు సైతం స్పందించకపోవడం గమనారహం.బెల్లం ఆరోగ్యానికి చాలా మంచిది. నేరుగా తినటం, బెల్లంతో తయారైన ఆహార పదార్థాలు తీసుకోవటం వల్ల శరీరానికి ఐరన్ తో పాటు పలు పోషకాలు లభిస్తాయి అంటూ వైద్యులు చెబుతున్నారు అయితే పచ్చగా కనిపించిందల్లా బెల్లం కాదు. అది కేవలం తీయగా ఉంటుందంతే... అసలు బెల్లాన్ని చెరుకుతో తయారుచేయటం ఎపుడో మానేశారు. నాసిరకం థర్డ్ గ్రేడ్ పంచదారలో కెమికల్స్, హానికర రంగులు కలిపి బహిరంగంగానే తయారు చేసి టన్నులకొద్దీ బెల్లాన్ని మార్కెట్లో అమ్మేస్తు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. తాజాగా బుచ్చయ్యపేట మండలం రాజాం వై జంక్షన్ లో విశాలాంధ్ర ప్రతినిధి నిఘాలో ఈ ఆసక్తి కరమైన నిజాలు వెలుగుచూశాయి.బెల్లాన్ని చెరుకుతో తయారు చేస్తారనే విషయం అందరికి తెలిసిందే. కానీ రాజాం వై జంక్షన్లో పంచదారనే బెల్లంగా మార్చేస్తున్నారు. చెరుకును సాగు చేసి దాని నుంచి జ్యూస్ తీసి, కాచి తయారు చేసే ఒరిజినల్ బెల్లం అసలు మార్కెట్‌లో దొరకటం ఒకప్పటి మాట. ప్రస్తుత బహిరంగ మార్కెట్‌లో ఇప్పుడు అంతా పంచదారతో తయారైన బెల్లాన్ని ఎక్కువగా విక్రయిస్తున్నారు. ఇతర ప్రాంతాలలో షుగర్ ఫ్యాక్టరీ నుండి నాసిరకం అంటే తర్డ్ గ్రేడ్ పంచదార హెూల్సేల్ గా తీసుకువచ్చి ఆ పంచదార పాకంలో రంగులు, రసాయనాలు వేసి ఈ కృత్రిమ బెల్లాన్ని తయారు చేస్తున్నారు. పసుపు రంగులో ఉంటె ఒకరేటు , కాఫి రంగులో ఉంటె ఆర్గానిక్ బెల్లం అంటూ రకరకాలుగా మాయ మాటలు చెప్పి సొమ్ముచేసుకుంటున్నారు .

**లక్షల్లో చేతులు మారుతున్న నకిలీ బెల్లం వ్యాపారం**

మండలంలోని రాజాం వై జంక్షన్ లో కేబి రోడ్డు ఆనుకొని ఉన్న రైస్ మిల్ మాటున ఈ నకిలీ బెల్లం పెద్దఎత్తున తయారవుతుంది. అసలు బెల్లాన్ని కొద్ది మొత్తంలో తీసుకుని.. దానికి ఎక్కువ పాళ్లలో కాల్షియం కార్బొనేట్, సోడియం బైకార్బొనేట్ వంటి రసాయనాలను కలుపుతున్నారు. కల్తీ బెల్లం బరువు ఎక్కువయ్యేందుకు కాల్షియం కార్బొనేట్ ను, దానికి రంగునిచ్చేందుకు సోడియం బైకార్బొనేట్ ను కలుపుతున్నారు. పండుగ సీజన్లు, పెళ్లిళ్లు రావటంతో టన్నులకొద్దీ ఈ నకిలీ బెల్లం మార్కెట్ లో చలామణి చేస్తూ వ్యాపారులకు లక్షల రూపాయలు కాసుల పంట కురిపిస్తుంది.

**సామాన్యుల క్యాన్సర్ కారకం ఈ బెల్లం...**

అసలు బెల్లం శరీరానికి మంచి చేస్తుంది. అయితే ఈ కల్తీబెల్లం హానికలిగిస్తుంది. బెల్లంలో కాల్షియం, ఫాస్ఫరస్, ఇనుము, పొటాషియం, జింక్, విటమిన్ బీ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. అవి మన ఒంట్లోని మలినాలను తీసేసి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే రసాయనాలు, కృత్రిమ రంగులతో తయారైన బెల్లం నిత్యం శరీరంలోకి వెలితే క్యాన్సర్ తో పాటు జీర్ణవ్యవస్థ దెబ్బతింటుంది. మరోవైపు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ నకిలీ బెల్లం తయారీదారులపై కేసులు నమోదు చేస్తున్నామంటున్నారు. వీటి తయారీలో మోతాదుకు మించి రంగులు, రసాయనాలు వాడుతున్నామని బెల్లం తయారీదారులే అంగీకరిస్తున్నారు. కాగా, తయారుదారులు చెరుకుతో బెల్లాన్ని తయారు చేస్తున్నట్లు బిల్డప్ ఇచ్చేందుకు కొన్ని చెరకుగడలను తయారీ కేంద్రాల వద్ద ఉంచుతున్నారు. దీంతో కొనుగోలు దారులు సైతం బెల్లంతో తయారైనవనే భ్రమతో నకిలీ బెల్లంతో తయారైన వస్తువులనే కొనుగోలు చేస్తున్నారు.

**నకిలీ బెల్లాన్ని గుర్తించడం ఎలా...?**

ఇలా నకిలీ బెల్లంతో మార్కెట్లో లక్షల రూపాయల వ్యాపారం జరుగుతుంది. అయితే రంగుచూసి దీన్ని కొనుగోలు చేయటంకంటే ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి నమ్మకమైన వ్యక్తుల వద్ద దీన్ని కొనుగోలు చేయటం అవసరం అని నిపుణులు సూచిస్తున్నారు. బెల్లం గడ్డను నీళ్లలో వేస్తే కరిగిపోతుంది. కింద వ్యర్థం ఎక్కువగా మిగిలితే అది ఖచ్చితంగా నకిలీ దేనని గుర్తించాలి. కావట్టి బెల్లం తీయగానే ఉన్నా అది నకిలీ దైతే విషంతో సమానమని గుర్తించుకోవాలి.